

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 20 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 04 - జూలై- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## భారత్‌లో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయ్



మోదీ వ్యాఖ్యలకు ఘనా పార్లమెంట్ ఆశ్చర్యం

రెండు రోజుల ఘనా పర్యటనలో భాగంగా ఆ దేశ పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని ప్రసంగం

ఘనా పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని మోదీ

'త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ'

భారత్ బలంగా ఉంటే మరింత స్థిరమైన, సంపన్నమైన ప్రపంచానికి దోహదపడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఘనా పర్యటనలో భాగంగా ఆ దేశ పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. భారత్‌లో 2500 రాజకీయ పార్టీలు ఉన్నాయని మోదీ చెప్పగానే పార్లమెంట్‌లోని సభ్యులంతా ఆశ్చర్యంతో నవ్వులు చిందించారు. మళ్లీ చెబుతున్నా అంటూ భారత్?లో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయని అన్నారు. నిజమైన ప్రజాస్వామ్యం చర్చను ప్రోత్సహిస్తుందని, అది ప్రజలను ఏకం చేస్తుందని పేర్కొన్నారు. అలాగే గౌరవానికి మద్దతు ఇస్తుందని, మానవ హక్కులను మిగతా..2లో

# టాటా సంస్థ సహకారంతో రాష్ట్రంలోనే తొలి నెర్వ్ సెంటర్

- టాటా డిజిటల్ నెర్వ్ సెంటరును ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- టాటా సంస్థ సహకారంతో రాష్ట్రంలోనే తొలి నెర్వ్ సెంటర్ ఏర్పాటు
- ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్, నిరంతర పర్యవేక్షణ
- ఆస్పత్రులు, పీహెచ్‌సీలు, హెల్త్ సెంటర్ల అనుసంధానం
- వర్చువల్ విధానంలోనూ వైద్య నిపుణుల సలహాలు, సూచనలు
- దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా సేవలు విస్తరించాలని ప్రభుత్వ ప్రణాళిక



ఏపీలో ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రారంభించారు. ప్రముఖ సంస్థ టాటా సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం, ప్రజల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచి, వైద్య సేవలను మరింత సులభతరం చేయనుంది. ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పం ఏరియా ఆస్పత్రితో పాటు 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), 92 గ్రామ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించారు. దీనివల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. - మిగతా 2 లో

# రాయచోటిలో ఉగ్రవాదుల అరెస్ట్



రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు అరెస్టయ్యారు

ఉగ్రవాదుల భార్యలను సైతం అరెస్ట్ చేశాం

రాయచోటిలో అరెస్టయిన ఇద్దరు ఉగ్రవాదుల నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ

అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కీలక వ్యాఖ్యలు

రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు అరెస్టయ్యారు. ఈ నేపథ్యంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదుల భార్యలను సైతం అరెస్ట్ చేశామని చెప్పారు. రాయచోటిలో అరెస్టయిన ఇద్దరు ఉగ్రవాదుల నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ జరుపుతున్నామని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. గురువారం రాయచోటిలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. అబూబకర్ సిద్దిక్ అలియాస్ సిద్దిక్ ఐదేళ్ల క్రితం రాయచోటిలోనే వివాహం చేసుకు న్నాడని తెలిపారు. ఇక మరో ఉగ్రవాది మన్సూర్ 10 ఏళ్ల కిందట - మిగతా 2 లో

# కొవిడ్ వ్యాక్సిన్లతో ఆకస్మిక మరణాలపై ఎయిమ్స్ క్లారిటీ




- ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి
- సిద్ధరామయ్యపై బయోకాన్ ఎండీ ఆగ్రహం
- కర్ణాటక సీఎం వ్యాఖ్యలను తప్పుబట్టారు
- ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులతో పాటు వ్యాక్సిన్ తయారీ సంస్థ సీరమ్, బయోకాన్ ఎండీ కిరణ్ మజుందార్ సైతం స్పందించారు
- కరోనా కాలంలో అనేక మంది ప్రాణాలను కాపాడాయని వ్యాక్సిన్లను ప్రశంసించారు

ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై ఇప్పటికే ఐసీఎంఆర్, ఎయిమ్స్ లాంటి దిగ్గజ ఆరోగ్య సంస్థలు స్పష్టతను ఇచ్చాయి. తాజాగా దిల్లీ ఎయిమ్స్ వైద్యులతో పాటు వ్యాక్సిన్ తయారీ సంస్థ సీరమ్, బయోకాన్ ఎండీ కిరణ్ మజుందార్ సైతం స్పందించారు. కర్ణాటక సీఎం వ్యాఖ్యలను తప్పుబట్టారు. కరోనా కాలంలో అనేక మంది ప్రాణాలను కాపాడాయని వ్యాక్సిన్లను ప్రశంసించారు. "కొవిడ్ టీకాలు చాలా ప్రభావవంతంగా పనిచేశాయి. అనేకమంది ప్రాణాలను కాపాడడంలో కీలకపాత్ర పోషించాయి. కరోనా కాలంలో ప్రాణాలను కాపాడుకు నేందుకు వ్యాక్సిన్లతో మాత్రమే సాధ్యం. అందుకే భారీ స్థాయిలో ప్రజలు వ్యాక్సిన్లు వేసుకున్నారు. ఫలితంగా అనేక మంది మరణం నుంచి తప్పించుకున్నారు. ఇటీవలె ఆకస్మిక గుండెపోటు మరణాలకు వ్యాక్సిన్ ప్రభావం ఉందా? - మిగతా 2 లో

# "అమర్‌నాథ్" యాత్ర షురూ!



దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ క్షేత్రంలోని మంచు శివలింగం తొలి హారతి అందుకుంది. మొదటి బ్యాచ్ యాత్రికులు భక్తి పాటలతో మంచు లింగానికి తొలి పూజలు నిర్వహించారు. అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు ఇందుకు సంబంధించిన వీడియోను విడుదల చేసింది. తొలి బ్యాట్ యాత్రికులల్లో భాగంగా 5,892 మంది బుధవారం ఉదయం జమ్ము నుంచి బయలుదేరారు. భగవతినగర్‌లోని యాత్రి నివాస్ బేస్ క్యాంప్ నుంచి జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి ప్రారంభించారు. వారందరూ మంచు శివలింగాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అమర్‌నాథ్ గుహ యాత్రికుల - మిగతా 2 లో

- అమర్‌నాథ్ 3,880 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న మంచు శివలింగానికి తొలి పూజ
- అమర్‌నాథ్ క్షేత్రంలో ఉన్న మంచు శివలింగానికి తొలి పూజలు
- తొలి బ్యాట్ యాత్రికులల్లో భాగంగా 5,892 మంది బుధవారం ఉదయం జమ్ము నుంచి బయలుదేరారు
- మొదటి బ్యాచ్ యాత్రికులు భక్తి పాటలతో మంచు లింగానికి తొలి పూజలు
- మంచు నుంచి శివలింగం ఏర్పడినందున దీనిని బాబా బర్ఫానీ అని పిలుస్తారు

# జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

నిన్న జైలు నుంచి విడుదలైన గన్నవరం

మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

ఈ రోజు వైసీపీ అధినేత జగన్‌తో భేటీ

కష్టకాలంలో అండగా నిలిచినందుకు అధినేతకు కృతజ్ఞతలు

వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగన్

దాదాపు 140 రోజుల పాటు జైల్లో ఉన్న వంశీ



2

# పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ



- మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్
- వందేళ్ల లక్ష్యంతో 'విజన్-2047' ప్రణాళికను రచిస్తున్నామన్న ప్రభుత్వం
- తయారీ రంగంలో 9 శాతానికి పైగా వృద్ధి సాధించామన్న మంత్రి శ్రీధర్ బాబు
- 15 రోజుల్లోనే పరిశ్రమల అనుమతులు మంజూరు చేస్తున్నామని వెల్లడి

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి - మిగతా 2 లో

## ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ, మురళి భేటీ



2

వరంగల్ కాంగ్రెస్‌లో ముదురుతున్న విభేదాలు

మీనాక్షి నటరాజన్‌ను కలిసిన కొండా దంపతులు

ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ, మురళి భేటీ


జిల్లా రాజకీయ పరిణామాలపై హైకమాండ్‌కు నివేదిక సమర్పణ

మంత్రిగా తాను తప్పు చేయలేదన్న సురేఖ

వలస ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన కొండా మురళి

కుమార్తె రాజకీయ భవిష్యత్తును సమర్థించుకున్న కొండా దంపతులు

# జీతాల్లో హైదరాబాద్‌దే అగ్రస్థానం



భారతదేశంలో ఉద్యోగ వేతనాల విషయంలో సరికొత్త ట్రెండ్ మొదలైంది. ఒకప్పుడు బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి మహానగరాలు మాత్రమే అధిక జీతాలకు చిరునామాగా ఉండేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. ముఖ్యంగా దక్షిణాది నగరాలైన చెన్నై, హైదరాబాద్‌తో పాటు అహ్మదాబాద్ వంటి నగరాలు కొత్త శాలరీ హాట్‌స్పాట్లుగా ఎదుగుతున్నాయి. ప్రముఖ జాబ్ పోర్టల్ 'ఇండీడ్' విడుదల చేసిన - మిగతా 2 లో

- అనుభవజ్ఞులకు అత్యధిక జీతాలు అందిస్తున్న నగరంగా హైదరాబాద్
- ఉద్యోగంలో కొత్తగా చేరే ఫ్రెషర్స్‌కు చెన్నైలో బెస్ట్ శాలరీలు
- ఇండీడ్ 'పేమ్యాప్ సర్వే'లో వెల్లడైన కీలక విషయాలు
- ఢిల్లీ, ముంబైలలో జీవన వ్యయానికి సరిపోని జీతాలు
- జీతాల విషయంలో ఐటీ రంగం ఆధిపత్యం యథాతథం

# మొదటిపేజీ తరువాయి

## టాటా సంస్థ సహకారంతో
# రాష్ట్రంలోనే తొలి నెర్వ్ సెంటర్

సకాలంలో వ్యాధి నిర్ధారణ, స్పెషలిస్ట్ వైద్యుల అపాయింట్‌మెంట్‌లు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి సేవలను ఈ కేంద్రం అందిస్తుంది.అలాగే అవసరమైన సందర్భాల్లో రోగులకు వర్చువల్ విధానంలోనే వైద్య నిపుణులతో మాట్లాడించి చికిత్స అందించే సౌకర్యం కూడా ఉంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలను, ప్రైవేటు ఆస్పత్రులను కూడా ఈ నెర్వ్ సెంటర్ ద్వారా అనుసంధానించుకునే అవకాశం కల్పించారు. స్క్రీనింగ్ టెస్టుల నుంచి చికిత్స అనంతర ఫాలో-అప్‌ల వరకు అన్ని సేవలు ఒకేచోట లభిస్తాయి.ప్రస్తుతం మొదటి దశలో కుప్పంలో ప్రారంభమైన ఈ సేవలను, రెండో దశలో చిత్తూరు జిల్లా అంతటికీ, మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంతో ప్రజారోగ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.

# రాయచోటిలో ఉగ్రవాదులు అరెస్ట్

ఈ ప్రాంతంలోనే వివాహం చేసుకున్నాడని వివరించారు. అయితే వీరిద్దరి భార్యలను అనుమానాస్పద రీతిలో అరెస్టు చేశామని తెలిపారు. అదీకాక.. ఈ ఇద్దరు ఉగ్రవాదులు టెక్నీకల్ ఎక్స్‌పర్ట్స్ అని చెప్పారు. ఆ క్రమంలోనే వీరి నివాసాల్లో మందు గుండు సామగ్రి దొరికిందన్నారు. స్థానికంగా దొరికే వస్తువులతోనే వీరు బాంబులు తయారు చేస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు.వీరు రాయచోటిలో స్థిరపడిన అనంతరం 2013లో కర్ణాటకలోని మల్లేశ్వరంలో బాంబు పేలుళ్ల ఘటనలో ఈ ఉగ్రవాదుల హస్తం ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా.. ఈ ఉగ్రవాదుల వద్ద దేశంలోని మూడు ప్రధాన నగరాలకు చెందిన మ్యాప్ ఉందని చెప్పారు. ఇక రైల్వే నెట్ వర్క్ సైతం ఈ ఉగ్రవాదుల వద్ద లభ్యమైందన్నారు. దక్షిణ భారతదేశంలో ఆలూమా అనే ఉగ్రవాద సంస్థలో వీరిద్దరు కీలక వ్యక్తులుగా ఉన్నారన్నారు. వీరిద్దరిపై లోతుగా విచారణ జరుపుతామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు.

# జీతాల్లో హైదరాబాద్‌దే అగ్రస్థానం



'పేమ్యాప్ సర్వే'లో ఈ ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి.దేశవ్యాప్తంగా 1,311 యాజమాన్యాలు, 2,531 మంది ఉద్యోగుల నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఈ నివేదికను రూపొందించారు. కరోనా అనంతర ఆర్థిక వ్యవస్థలో జీతాల ప్రమాణాలు, రంగాల వారీగా ధోరణులు, ఉద్యోగుల మనోభావాలను అర్థం చేసుకోవడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశం.

**ఫ్రెషర్లకు చెన్నై.. అనుభవజ్ఞులకు హైదరాబాద్!**

ఈ సర్వే ప్రకారం, ఉద్యోగ జీవితాన్ని ఇప్పుడే ప్రారంభిస్తున్న ఫ్రెషర్లకు (0-2 ఏళ్ల అనుభవం) చెన్నై నగరం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తోంది. ఇక్కడ అన్ని రంగాల్లో కలిపి ఫ్రెషర్లు నెలకు సగటున రూ. 30,100 జీతం అందుకుంటున్నారు. మరోవైపు, మధ్యస్థాయి, సీనియర్ స్థాయి (5-8 ఏళ్ల అనుభవం) ఉద్యోగులకు అత్యధిక వేతనాలు అందించడంలో హైదరాబాద్ నగరం అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ అనుభవజ్ఞులు నెలకు రూ. 69,700 వరకు సంపాదిస్తున్నారని నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిణామం, కెరీర్‌లో ఉన్నత స్థాయికి వెళ్లాలనుకునే వారికి హైదరాబాద్ ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా మారుతోందని సూచిస్తోంది.

**మారుతున్న ఉద్యోగ సమీకరణాలు**

గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా ఉద్యోగుల జీతాలు సగటున 15 శాతం పెరిగినప్పటికీ, ఈ వృద్ధి సంప్రదాయ ఆర్థిక కేంద్రాలకే పరిమితం కాలేదని నివేదిక పేర్కొంది. "జీతాల విషయంలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఉద్యోగులు ఇప్పుడు జీవన వ్యయంతో పాటు కెరీర్ అవకాశాలకు అనుగుణంగా జీతాలు లభించే నగరాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. మా డేటా ప్రకారం, అవకాశాలు ఇకపై కేవలం పెద్ద మెట్రో నగరాలకే పరిమితం కాలేదు, అవి ఇతర నగరాలకు కూడా విస్తరిస్తున్నాయి," అని ఇండీడ్ ఇండియా సేల్స్ హెడ్ శశి కుమార్ వివరించారు.

**ఖరీదైన నగరాలు.. తక్కువ సంతృప్తి**

సర్వేలో పాల్గొన్న వారిలో 69 శాతం మంది ఉద్యోగులు తాము నివసిస్తున్న నగరాల్లో జీవన వ్యయానికి తగినట్లుగా తమ ఆదాయం లేదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఢిల్లీ (96%), ముంబై (95%), పుణె (94%), బెంగళూరు (93%) వంటి ఖరీదైన మెట్రో నగరాల్లో ఈ అసంతృప్తి అత్యధికంగా ఉంది. దీనికి విరుద్ధంగా చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్‌కతా వంటి నగరాలు తక్కువ ఖర్చుతో కూడుకున్నవిగా ఉండటంతో, ఉద్యోగులకు ఆర్థికంగా కొంత వెసులుబాటు లభిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఐటీ రంగం హవా**

రంగాల వారీగా చూస్తే, అన్ని స్థాయిల అనుభవజ్ఞులకు అధిక జీతాలు అందించడంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ/ఐటీఈఎస్) రంగం తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. డిజిటల్, ఏఐ ఆధారిత నైపుణ్యాలకు పెరుగుతున్న డిమాండే ఇందుకు ప్రధాన కారణం. ఈ రంగంలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ నుంచి హెచ్‌ఆర్ ఇంజనీర్ల వరకు వివిధ హోదాల్లోని ఫ్రెషర్లు సగటున రూ. 25,000 నుంచి రూ. 30,500 మధ్య జీతం పొందుతున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రోత్సహిస్తుందని తెలిపారు. 'ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ కాదు. అది మా ప్రాథమిక విలువల్లో ఒక భాగం. వివిధ రాష్ట్రాలను 20 విభిన్న పార్టీలు పాలిస్తున్నాయి. 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయి. భారత్?కు వచ్చిన వారందరినీ మా దేశ ప్రజలు ఆత్మీయంగా స్వాగతించడానికి అదే కారణం. ఇదే స్ఫూర్తి వల్లే భారతీయులు ఎక్కడికి వెళ్లినా సులభంగా కలిసిపోతారు'అని ప్రధాని మోదీ చెప్పారు. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత ఘనా పార్లమెంటే స్పీకర్ అల్బన్ కింగ్స్‌ఫోర్డ్ సుమనా బాగ్బిన్ కూడా మోదీ చెప్పిన 2,500 రాజకీయ పార్టీలు అనే పదాన్ని రిపీట్ చేశారు. మోదీతో సహా పార్లమెంట్‌లో ఉన్న అందరూ మళ్లీ నవ్వారు.

# భారత్‌లో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయ్

## 'త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ'



ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ప్రపంచానికి బలమైన స్తంభంలాంటిదని మోదీ చెప్పారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ పాలనలో విశ్వసనీయమైన, ప్రభావవంతమైన సంస్కరణల కోసం పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవం, గ్లోబల్ సౌత్ ఎదుగుదల, మారుతున్న జనాభా, ప్రపంచ వేగం ,స్థాయికి దోహదం చేస్తున్నాయని చెప్పారు. స్థిరమైన రాజకీయ వ్యవస్థ, మంచి పాలన కారణంగా త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ప్రజలు శాంతి, భద్రత, అభివృద్ధిపై తమ విశ్వాసాన్ని తిరిగి ఉంచారని పేర్కొన్నారు. గత ఏడాది వరుసగా మూడోసారి ఒకే ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకున్నారని తెలిపారు.రెండురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీని 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో ఆ దేశం సత్కరించింది. రాజధాని అక్రాలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రమానీ, ప్రధాని మోదీకి ఈ అవార్డును అందజేశారు. అనంతరం మోదీ మాట్లాడుతూ, 140 కోట్ల మంది భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఘనా తర్వాత గురువారం ట్రినిడాడ్ అండ్ టొబాగోకు వెళ్తారు. ఆ తర్వాత అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లోనూ పర్యటించనున్నారు.

# కొవిడ్ వ్యాక్సిన్లతో ఆకస్మిక మరణాలపై ఎయిమ్స్ క్లారిటీ

## మొదటిపేజీ తరువాయి




అనే కోణంలో అధ్యయనం చేయగా ఎలాంటి సంబంధం లేదని తేలింది."

**కరణ్ మదన్, ఎయిమ్స్ వైద్యులుస్పందించిన సీరమ్ ఇన్సిట్యూట్**

కొవిషీల్డ్ వ్యాక్సిన్?ను ఉత్పత్తి చేసిన సీరమ్? ఇన్స్?ట్యిటూట్? ఆఫ్ ఇండియా సంస్థ సైతం ఈ అంశంపై స్పందించింది. భారత ప్రభుత్వానికి చెందిన %×జవీ=%, ఎయిమ్స్? లాంటి దిగ్గజ ఆరోగ్య సంస్థలు ఈ మరణాలకు సంబంధం లేదని చెప్పినట్లు పేర్కొంది. కేంద్ర ఆరోగ్య శాఖ సహకారంతో సురక్షితంగా, శాస్త్రీయంగా రూపొందించినట్లు తెలిపింది.

**సిద్ధరామయ్యపై బయోకాన్ ఎండీ ఫైర్**

మరోవైపు సిద్ధరామయ్య వ్యాఖ్యలపై బయోకాన్ చీఫ్ కిరణ్ మంజుదార్ షా స్పందించారు. సిద్ధరామయ్య అనుమానాలను తోసిపుచ్చిన ఆమె, సీఎం వ్యాఖ్యలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'భారత్‌లో అభివృద్ధి చేసిన కొవిడ్-19 వ్యాక్సిన్‌లు అత్యవసర వినియోగ అధికార చట్టం కింద ఆమోదించారు. ఇది ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగానే తయారైంది. ఈ వ్యాక్సిన్‌లపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దు. ఇవి లక్షల మంది ప్రాణాలను రక్షించాయి. ప్రజలపై దుష్పరిణామాలు సంభవించిన కేసులు చాలా అరుదుగా జరిగాయి. ఈ టీకాలపై నిందలు మానేసి దాని అభివృద్ధి వెనక ఉన్న సైన్స్‌ను గుర్తించడం చాలా ముఖ్యం' అని ఆమె రాసుకొచ్చారు.

**కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టత**

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యల నేపథ్యంలో బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టతను ఇచ్చింది. యువత ఆకస్మిక మరణాలకు జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే కారణం తప్ప, కొవిడ్ వ్యాక్సిన్ కాదని క్లారిటీ ఇచ్చింది. భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), దిల్లీ ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనాల్లో ఈ విషయం తేలిందని వెల్లడించింది. దేశీయంగా తయారైన కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. తీవ్ర దుష్పరిణామాలు సంభవించిన ఉదంతాలు అత్యంత అరుదుగా కనిపించాయని ఐసీఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) అధ్యయనాలు తేలినట్లు వెల్లడించింది.

**అసలు సిద్ధరామయ్య ఏం అన్నారు?**

గత నెలలోనే కర్ణాటకలోని హసన్ జిల్లాలో గుండెపోటుతో దాదాపు 20 మందికి పైగా మరణించడంపై సీఎం సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మరణాలకు కచ్చితమైన కారణాన్ని గుర్తించి పరిష్కారాలు కనుగొనేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. డాక్టర్? రవీంద్ర నాథ్ నేతృత్వంలోని కమిటీని పది రోజుల్లో దీనిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొవిడ్ వ్యాక్సిన్లను ప్రజలకు తొందరపాటుగా ఆమోదించడం, పంపిణీ చేయడం కూడా మరణాలకు కారణం కావొచ్చని అనుమానాన్ని వ్యక్తంచేశారు. ఇటీవల పలు అధ్యయనాలు ఈ వ్యాక్సిన్లతో గుండెపోటు పెరుగుదలకు కారణం అవుతాయని వెల్లడించాయని గుర్తు చేశారు. దీనిపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని కమిటీని ఆదేశించినట్లు చెప్పారు.

# "అమర్‌నాథ్" యాత్ర షురూ!



## మొదటిపేజీ తరువాయి

భక్తి పాటలతో మార్మోగింది. మంచు నుంచి శివలింగం ఏర్పడినందున దీనిని బాబా బర్ఫానీ అని కూడా పిలుస్తారు.రెండో బ్యాచ్‌లో భాగంగా 5,200 మంది యాత్రికులు బేస్ క్యాంపు నుంచి అమర్‌నాథ్ క్షేత్రానికి పయనమైనట్టు అధికారులు తెలిపారు. అమర్?నాథ్ యాత్ర అధికారికంగా జులై 3న ప్రారంభమైంది. 38 రోజుల పాటు జరిగే ఈ యాత్ర ఆగస్టు 9న ముగియనుంది. ఈ యాత్రకు సంబంధించి అన్ని ఏర్పాట్లను శ్రీ అమర్?నాథ్ పుణ్యక్షేత్ర బోర్డ్ చూసుకుంది. మంచు రూపంలోని శివయ్యను జీవిత కాలంలో ఒక్కసారి దర్శించిన పుణ్యఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. అందుకే ఎంత కష్టమైన ఈ యాత్రను చేయడానికి సిద్ధపడతారు. కొండలు కోనలు దాటుకుంటూ ముందు సాగుతుంటారు.ఇక ఈ ఏడాది సుమారు 5 లక్షలకు పైగా యాత్రికులు పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా యాత్రికుల సౌకర్యార్థం వారు వెళ్లే మార్గాల్లో వైద్య సౌకర్యాలు, ఆహారం, వసతితోపాటు వారి భద్రతా దృష్ట్యా సీసీటీవీ, డ్రోన్ నిఘాతో పాటు హెల్ప్ డెస్కులను అధికారులు ఏర్పాటు చేశారు. మరోవైపు ఉగ్రదాడుల హెచ్చరికల నేపథ్యంలో స్థానిక బలగాలతో పాటు కేంద్ర మిలిటరీ దళాలను మోహరించారు. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యటకులపై ఉగ్రవాద దాడి తర్వాత భద్రతా కారణాల దృష్ట్యా పహల్గాంతో పాటు బల్తాల్ మార్గాలను నో-ఫ్లై జోన్‌గా ప్రకటించారు. జమ్ము నుంచి బాల్తాల్?, పహల్గాంలోని బేస్ క్యాంపులకు యాత్రికుల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సర్వీస్?లోతోపాటు ఇతర లాజిస్టికల్ ఏర్పాట్లు చేశారు.

# జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

## మొదటిపేజీ తరువాయి



గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ ఈ రోజు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిశారు. సుమారు 140 రోజుల పాటు జైలు జీవితం గడిపి బుధవారం విడుదలైన ఆయన, మరుసటి రోజే జగన్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.తన సతీమణి పంకజశ్రీతో కలిసి జగన్ నివాసానికి వెళ్లిన వంశీ, కష్టకాలంలో తనకు, తన కుటుంబానికి అండగా నిలిచినందుకు అధినేతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్.. వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. జైలులో ఉన్న సమయంలో వంశీ అనారోగ్యానికి గురైనట్లు సమాచారం.కాగా, కూటమి ప్రభుత్వం తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసీపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే వంశీపై మొత్తం 11 కేసులు నమోదు చేసి వేధించారని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ కేసుల కారణంగానే ఆయన సుమారు నాలుగున్నర నెలల పాటు విజయవాడ జైలులో ఉండాల్సి వచ్చిందని వారు దుయ్యబడుతున్నారు.వంశీకి న్యాయస్థానంలో బెయిల్ లభించినా, దానిని రద్దు చేయాలని ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించడంతో ఆయన బుధవారం జైలు నుంచి విడుదలయ్యారు.

# పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ



## మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు.రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

**హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్..**

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు.అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖార్గేతో భేటీ కానున్నారు.జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

# ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ, మురళి భేటీ

## మొదటిపేజీ తరువాయి



తెలంగాణ కాంగ్రెస్‌లో, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజుకున్న వర్గపోరు ఇప్పుడు హైకమాండ్ వద్దకు చేరింది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి గురువారం హైదరాబాద్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో సమావేశమయ్యారు. జిల్లాలో పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలపై వారు తమ వాదనలతో కూడిన ఒక నివేదికను ఆమెకు అందజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటనకు ఒక రోజు ముందు ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.సమావేశం అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ, మంత్రిగా తాను తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నానని, ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఫైళ్లను ఎవరైనా పరిశీలించుకోవచ్చని అన్నారు. తమ కుమార్తె సుశ్మిత రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న వార్తలపై స్పందిస్తూ, తన భవిష్యత్తును నిర్మించుకునే హక్కు సుశ్మితకు ఉందని ఆమెను సమర్థించారు.కొండా మురళి మాట్లాడుతూ, తాను బీసీల ప్రతినిధినని, ప్రజల మద్దతు తనకే ఉందని అన్నారు. "నేను ఎవరికీ భయపడను, నాపై ఎన్ని కేసులు పెట్టినా భయపడలేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని, రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఇటీవల కొండా మురళి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలపై చేసిన వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. దీంతో పలువురు నేతలు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చినప్పటికీ, ఆయనకు షోకాజ్ నోటీసు జారీ అయింది. అయినప్పటికీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య తమ పదవులకు రాజీనామా చేయాలని మురళి డిమాండ్ చేశారు. వరంగల్ ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన భార్య సురేఖ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కూడా మురళి ఆరోపించినట్లు సమాచారం. పరకాల నియోజకవర్గంలో తమ కుమార్తె సుశ్మితను పోటీకి దింపాలని కొండా దంపతులు భావిస్తుండటంతో, అక్కడి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గంతో తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా దంపతుల భేటీ చర్చనీయాంశంగా మారింది.

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం- 04 - జులై- 2025

# సంపాదకీయం

## ధిక్కార ఉక్రెయిన్ భవిష్యత్తు ఏమిటి

రెండు దేశాల మధ్య ఘర్షణలకు, ముఖ్యంగా సాయుధ సమరాలకు కారణాలను కేవలం వర్తమానంలోనే చూడకూడదు. గత చరిత్రలోకి కూడా వెళ్ళాలి. ఇది, ప్రస్తుతం భీకర యుద్ధంలో ఉన్న ఉక్రెయిన్, రష్యా విషయంలో మరింత అవసరం. 24, ఫిబ్రవరి 2022న ఉక్రెయిన్‌పై రష్యా పెద్ద ఎత్తున సైనిక దాడిని ప్రారంభించడంతో ఆ రెండు దేశాల మధ్య ఘర్షణ పూర్తి స్థాయి యుద్ధంగా మారింది. ఈ చర్యకు ముందు%-% 2021 చివర, 2022 ప్రారంభంలో శిక్షణ విన్యాసాలు పేరుతో ఉక్రెయిన్ సరిహద్దుల వెంబడి 1,00,000 మందికి పైగా తన సైనికులను రష్యా సమీకరించింది. ఫిబ్రవరి 21, 2022న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రసంగంలో ఉక్రెయిన్‌ను సార్వభౌమ దేశంగా గుర్తించడాన్ని తిరస్కరించారు. అది సోవియట్ యూనియన్ సృష్టి అని, పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌ను రష్యాకు వ్యతిరేకంగా యుద్ధానికి రెచ్చగొడుతున్నాయని ఆరోపించారు. తూర్పు ఉక్రెయిన్‌లోని రష్యా మద్దతు గల, స్వయం%-%ప్రకటిత ప్రాంతాలైన డొనెట్స్క్, లుహాన్స్క్‌లను స్వతంత్ర రాష్ట్రాలుగా గుర్తిస్తున్నట్లు అదే ప్రసంగంలో ఆయన ప్రకటించారు. పిదప, మూడు రోజుల తర్వాత (ఫిబ్రవరి 24) ఉక్రెయిన్‌పై ప్రత్యేక సైనిక చర్యకు పుతిన్ ఆదేశించారు. రష్యా సైన్యం రష్యా, బెలారస్, ఆక్రమిత క్రిమియా నుంచి బహుళ దిశలలో ఉక్రెయిన్‌పై దాడి చేసింది. కీవ్, ఖార్కివ్, డాన్‌బాస్ ప్రాంతంలోని కీలక నగరాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడి, 2014 నుంచి కొనసాగుతున్న సంఘర్షణను తీవ్రతరం చేసింది. నాటో, యూరోపియన్ యూనియన్‌తో ఉక్రెయిన్ సన్నిహితంగా ఉండకుండా నిరోధించడం, ఆ దేశంపై రష్యా నియంత్రణను పూర్తి స్థాయిలో స్థాపించడం అనే భౌగోళిక, రాజకీయ లక్ష్యాలు ఆ దాడి వెనుక ఉన్నాయి. ఉక్రెయిన్ లాంటి ఒక చిన్న దేశం పొరుగున ఉన్న ఒక అగ్రరాజ్యంతో తలపడటంలో (అమెరికా, ఐరోపా దేశాల మద్దతుతోనే అయినప్పటికీ) ఆ చిన్న దేశ ప్రజలు, మేధావుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవలేదు. ఇందుకు బలమైన కారణాలు తప్పక ఉంటాయి. ఈ కోణంలో చరిత్ర విలోకిస్తే ఉక్రెయిన్, రష్యాల మధ్య శతాబ్దాల ప్రగాఢ సంబంధాలు ఉన్నాయి. సాంస్కృతిక, రాజకీయ సంబంధాలూ బలంగానే ఉండేవి. అదే సందర్భంలో విభేదాలు, హింసతో కూడిన సంఘటనలు చాలానే ఉన్నాయి. ఉక్రెయిన్ 18, 19 శతాబ్దాలలో రష్యన్ సామ్రాజ్యంలో భాగమైంది. రష్యనీకరణ విధానాలు ఉక్రెయిన్ భాష, సంస్కృతుల గుర్తింపును అణచివేశాయి. రష్యన్ విప్లవం తర్వాత ఉక్రెయిన్ స్వల్పకాలం (1917%-%20) స్వతంత్ర దేశంగా వర్ధిల్లింది. ఆ తరువాత సోవియట్ యూనియన్‌లో బలవంతంగా చేర్చబడింది. జోసెఫ్ స్టాలిన్ హయాం (1924%-%53)లో ఉక్రెయిన్‌పై కఠిన విధానాలు అమలు చేశారు. జార్ చక్రవర్తుల వలే స్టాలిన్ కూడా ఉక్రెయిన్‌ను సోవియట్ నియంత్రణలో ఉంచడానికి, రష్యనీకరణను ప్రోత్సహించడానికి శతథా ప్రయత్నించారు. ఉక్రెయిన్ సంస్కృతి, భాష, జాతీయ గుర్తింపును అణచివేశారు. మొదటి నుంచి ఉక్రెయిన్ ప్రజలలో జాతీయవాద చైతన్యం బలంగా ఉంది. ఈ విషయాన్ని నొక్కి చెప్పేందుకు (పోలిష్%-%అమెరికన్ జర్నలిస్ట్, చరిత్రవేత్త) తన రచన ' ఒక కవితను ఉటంకించారు: 'నేను చనిపోయినప్పుడు / నన్ను నా ప్రియమైన ఉక్రెయిన్‌లో ఖననం చేయండి/ ఒక ఎత్తైన సమాధి కొండపై/ విశాలమైన సమతల భూమిలో/ అక్కడ నా కళ్లు చూడగలవు, నా చెవులు వినగలవు/ విశాలమైన పొలాలను, అపారమైన పచ్చిక బయళ్ళను/ డ్నీపర్ నది ఒడ్డును/ గర్జించే శక్తివంతమైన నది శబ్దాన్ని.'1920ల చివరలో స్టాలిన్ నిర్బంధ సమిష్టి వ్యవసాయ వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టారు. రైతులు తమ వ్యక్తిగత భూములను వదులుకొని సోవియట్ నియంత్రిత సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో పనిచేయవలసి వచ్చింది. ఇందుకు వ్యతిరేకించిన రైతులను, ముఖ్యంగా 'కులక్స్' అని పిలిచే సంపన్న రైతులను వర్గ శత్రువులుగా చిత్రీకరించి, వారి భూములను, ఇతర ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. వేలాది రైతులను సైబీరియాకు బహిష్కరించారు. మేధావులు, రచయితలు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను వ్యతిరేకించిన రాజకీయ నాయకులను సోవియట్ వ్యతిరేకులుగా ముద్రించి అరెస్టు చేశారు. చాలా మందిని హత్య చేశారు. సోవియట్ యూనియన్ పారిశ్రామికీకరణకు నిధులు సమకూర్చడానికి ఉక్రెయిన్ నుంచి భారీ మొత్తంలో ధాన్యాన్ని సేకరించారు, దీనివల్ల స్థానిక రైతులకు ఆహార కొరత ఏర్పడింది. 1932%-%33లో స్టాలిన్ విధానాల ఫలితంగా హెూలోడోమోర్ అనే భయంకరమైన కృత్రిమ కరువు ఉక్రెయిన్‌లో సంభవించింది. 'హెూలోడోమోర్ 'అనే పదానికి ఉక్రెయిన్ భాషలో అర్థం 'ఆకలితో చావు' . ఇది 1932 నుంచి 1933 మధ్య సోవియట్ ఉక్రెయిన్‌లో సంభవించిన ఒక మహా కాటకం. ఈ విపత్తులో 35 నుంచి 50 లక్షల వరకు ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇది సహజ విపత్తు కాదని, జోసెఫ్ స్టాలిన్ నేతృత్వంలోని సోవియట్ పాలకుల విధానాల ఫలితంగా సృష్టించబడిన విపత్తుగా చరిత్ర గుర్తించింది. దీనిని కొంతమంది చరిత్రకారులు జాతి నిర్మూలన గా ప్రకటించారు స్టాలిన్ ప్రవేశపెట్టిన సమిష్టి వ్యవసాయ విధానంవల్ల ఉత్పత్తి తగ్గినప్పటికీ, సోవియట్ అధికారులు అసాధారణంగా అధిక ధాన్య సేకరణ కోటాలను విధించారు. కోటాలను పరిపూర్తి చేయలేని గ్రామాల నుంచి ధాన్యాన్ని బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు, రైతులను ఆహారం లేకుండా వదిలేశారు. ఉక్రెయిన్ గ్రామాలను 'బ్లాక్‌లిస్ట్' చేసి, ఆహార సరఫరాను నిషేధించారు. ఈ కరువు ఉక్రెయిన్ జాతీయవాదాన్ని అణిచివేయడానికి, సోవియట్ నియంత్రణను బలోపేతం చేయడానికి ఉద్దేశపూర్వకంగా ఉపయోగించబడిందని చరిత్రకారులు భావిస్తారు. ఈ కరువు వల్ల గ్రామాలు ఖాళీ అయ్యాయి. వేలాది కుటుంబాలు ఆకలితో మరణించాయి. ఉక్రెయిన్ సమాజంపై ఈ కరువు దీర్ఘకాలిక ప్రభావం చూపింది.

# జీ7 మేల్కొనదా?!





నానాటికీ మసకబారుతున్న ప్రతిష్ఠను కాస్తయినా పునరుద్ధరించుకోవాలన్న స్పృహ కూడా లేకుండా ఎప్పటిలా జీ7 రెండు రోజుల సమావేశాలు కెనడాలోని ఆల్బెర్టాలో పేలవంగా ముగిశాయి. రష్యా%-%ఉక్రెయిన్ యుద్ధం అంతూ దరీ లేకుండా కొనసాగుతుండగా, తాజాగా ఇరాన్‌పై అమెరికా అండతో ఇజ్రాయెల్ దండెత్తింది. కానీ రెండు విషయాల్లోనూ తన వైఖరి ఎలావుండాలో, ఏం చేయాలో జీ7 తేల్చుకోలేకపోయింది. సమావేశాల ముగింపులో లాంఛనంగా విడుదల కావాల్సిన ఉమ్మడి ప్రకటన కరవైంది. ఏకపక్షంగా ఇరాన్‌పై దాడులకు దిగి పశ్చిమాసియాలో మరో మహాసంగ్రామానికి తెరలేపిన ఇజ్రాయెల్‌ను పల్లెత్తు మాట అనకుండా తప్పంతా ఇరాన్‌దేనని ఈ దేశాలు తేల్చాయి. ఆ యుద్ధం పర్యవసానాలు తమను సైతం చుట్టుముడతాయనీ, అమెరికా ఆ ఊబిలోకి దిగితే అది మరో ప్రపంచ యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉన్నదనీ తెలిసినా కిక్కురుమనలేదు. ఇరాన్‌ను ఏదో ఒకటి అనకపోయినా... రష్యాను నిందించే ప్రయత్నం చేసినా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఆగ్రహం కలుగుతుందన్న భయం జీ7 దేశాలను వెన్నాడింది. సమావేశాలకు ముందు బ్రిటన్, కెనడాలు రష్యాపై మరిన్ని ఆంక్షలుంటాయని ఆర్భాటంగా ప్రకటించాయి. కానీ ట్రంప్ తీరు చూశాక వాటికి నోరుపెగల్లేదు. గాజా విషయంలో ఇజ్రాయెల్‌ను తప్పుబట్టినట్టు కనబడుతూనే, ఇరాన్‌పై దండయాత్ర విషయంలో ఒక్క మాట అనలేకపోయాయి. అసలే జీ7 'నిన్నటి క్లబ్' అని పేరుబడింది. ఆ అపకీర్తిని మరింత పెంచుకోవటానికే సభ్యదేశాలు పాటుపడుతున్నట్టు కనబడుతోంది! ఒకప్పుడు జీ7 మహా శక్తిమంతమైనది. 1980వ దశకంలో ప్రపంచ జీడీపీలో దాని వాటా ఏకంగా 70 శాతం. నిరుడు ఆ వాటా 30 శాతానికి కాస్త అటూ ఇటూగా ఉంది. ఆర్థిక కార్యకలా పాలు పశ్చిమం నుంచి తూర్పు దిశకు వలసవచ్చి చాన్నాళ్లవుతోంది. ఈ పారిశ్రామిక దేశాలకు చైనా సవాలుగా నిలిచింది. ఆర్థికంగా బలపడుతోంది. ఆ దేశానికి జీ7లో చోటు లేదు. అటు రష్యాకు మధ్యలో కొన్నాళ్లు సభ్యత్వం ఇచ్చినా 2014లో క్రిమియాను దురాక్రమించటంతో వెళ్లగొట్టారు. మన దేశం సైతం ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. అయినా పరిశీలక హెూదాయే తప్ప సభ్యత్వం లేదు. ట్రంప్ ఏలుబడి మొదలయ్యాక ప్రపంచ సంస్థలను అమెరికా చిన్నచూపు చూడటం మొదలైంది. భద్రతామండలికి విలువే లేకుండా పోయింది. తానే నిర్మించిన డబ్ల్యూటీవోను అమెరికా బేఖాతరు చేస్తోంది. ప్యారిస్ ఒప్పందం నుంచి, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి బయటికొచ్చింది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా ఏర్పడుతున్న ఖాళీని భర్తీ చేయొచ్చన్న ఆలోచనగానీ, అందుకు తగిన ప్రణాళికలుగానీ జీ7 దగ్గర లేవు. ఎంతసేపూ అమెరికా తోకపట్టుకు పోవాలన్న ధోరణే. ట్రంప్ మాటలు గమనిస్తే ఆయనకు ప్రధాన ఎజెండా అయిన వాణిజ్యంపై ధ్యాసలేదన్న సంగతి తెలుస్తుంది. సదస్సులో ఎక్కువసేపుంటే ఉక్రెయిన్ విషయంలో ఒత్తిడి తప్పదన్న భయం వల్లనో, ఇరాన్ సంగతి తేల్చాలన్న ఆవేశంతోనో ఆయన మధ్యలోనే నిష్క్రమించారు. వెళ్లేముందు రష్యా దురాక్రమణకు మీరే కారణమంటూ నిందించారు. తమ మాజీ అధ్యక్షుడు ఒబామా, అప్పటి కెనడా ప్రధాని స్టీఫెన్ హార్పర్‌లు 2014లో రష్యాను జీ7నుంచి బయటకు నెట్టకపోతే ఇవాళ ఆయన సమావేశాల్లో ఉండేవారని, యుద్ధం ఆపటానికి ఒత్తిడి తెచ్చేవారమని నిష్ఠురమాడారు. అసలు యుద్ధమే వచ్చి వుండేది కాదని కూడా ఆయన చెప్పుకొచ్చారు. అందుకే, ఇక్కడ న్యాయానికి చోటులేదని గ్రహించారో ఏమో... ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సైతం సమావేశాలకు మధ్యలోనే గుడ్‌బై చెప్పారు. నిరుడు జూన్‌లో జరిగిన జీ7 సమావేశాల సందర్భంగా ఉక్రెయిన్‌కు 5,000 కోట్ల డాలర్ల రుణమిస్తామని తీర్మానించారు. దాని ప్రకారం నెలకు వంద కోట్లు ఉక్రెయిన్‌కు అందించాలి. కానీ ట్రంప్ రాకముందే డిసెంబర్‌లోనే అప్పటి అధ్యక్షుడు బైడెన్ దానికి కోత పెట్టారు. ఆయనొచ్చాక ఇక చెప్పేదేముంది? ఈ భారాన్ని ఇతర సభ్య దేశాలు మోస్తున్నాయి. నిజానికి, గత వైభవం మళ్లీ దక్కాలంటే జీ7 పరిపూర్తి చేయాల్సిన లక్ష్యాలు చాలానే ఉన్నాయి. అంతర్జాతీయ శాంతికి, భద్రతకు తమ వంతు కృషి అవసరం. కృత్రిమ మేధ, క్వాంటమ్‌లకు కావాల్సిన అత్యంత కీలకమైన ఖనిజాల సరఫరా ఆటంకం లేకుండా చూసుకోవాలి. పటిష్ఠమైన మౌలిక సదుపాయాల కల్పనకూ, యువతకు భారీయెత్తున ఉద్యోగావకాశాలు వచ్చిపడే రంగాలపై దృష్టి సారించాలి. కానీ ఇవన్నీ సాకారం కావాలంటే యుద్ధాలు లేని ప్రపంచం ఉండాలి. మరి దానికోసం జీ7 చేసిందేమిటి? ఈ దేశాలన్నీ అమెరికా సాగించిన యుద్ధాల్లో భాగస్వాములుగా మారి చేజేతులా ఆర్థిక వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసుకున్నాయి. నిజానికి ఇజ్రాయెల్‌ను పూర్వంలా యూరప్ దేశాల్లో జనం వెనకేసుకు రావటం లేదు. ఇరాన్ అణ్వస్త్రం తయారు చేయటం అనర్థమన్న అభిప్రాయం ఉన్నా ఆ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించి దాన్ని ఒప్పించాలని మెజారిటీ జనం భావిస్తున్నట్టు సర్వేల్లో తేలింది. అయినా జీ7 దేశాలకు పట్టదు. మనవరకూ చూస్తే ఈ సదస్సు ఎంతో కొంత తోడ్పడిందని చెప్పాలి. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత నేరుగా పారిశ్రామిక దేశాధినేతలందరినీ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా కలిసి ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్తాన్ తీరు గురించి, దానిపై చర్య తీసుకోక తప్పని పరిస్థితి గురించి వివరించగలిగారు. ఏదేమైనా ఇలాంటి సదస్సులు మొక్కుబడిగా, బాతాఖానీ క్లబ్‌లుగా మారితే ఫలితం ఉండదు. కనీసం వచ్చే సమావేశాల నాటికైనా జీ7 దేశాలు ఈ సంగతి గ్రహించాలి.

# బనకచర్లపై బరిగీద్దాం.. కేసీఆర్‌లా కొట్లాడుదాం!



జలవివాదాలు, జల సంబంధిత యుద్ధాలు ప్రపంచంలో కొత్తేమీ కాదు. అలాగని మన దేశంలోనూ జల వివాదాలకు నేటికీ పరిష్కారం చూపలేదు. నికర, మిగులు, వరద జలాలతో రాష్ట్రాల మధ్య అంతర్యుద్ధాలకు 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో తెరపడకపోవడం విచారకరం. జల వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టడం క్లిష్టమే కావచ్చు కానీ, వివాదాలకెందుకు మోక్షం లభించడం లేదు. పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం ఎందుకు పక్షపాత ధోరణిని అవలంబిస్తున్నదనేది ఇక్కడ ప్రశ్న. కేవలం నికరజలాల ఆధారంగా రూపొందించిన ప్రాజెక్టులకే ఇప్పటిదాకా కేంద్రం అనుమతులిస్తున్నది. అదే శాస్త్రీయత, ధర్మం కూడా. శ్రీశైలం, శ్రీరాంసాగర్ సహా అనేక ప్రాజెక్టులను నికర జలాల ఆధారంగానే కట్టారు. వడ్డించేవాడు మనవాడే, ఏ బంతిలో కూర్చుంటే ఏముంది అన్నట్టుగా వరద జలాలతో రూ.లక్ష కోట్లతో ప్రాజెక్టు కడుతున్నారు. ఇది ప్రజాస్వామ్యమా.. లేదా నియంతృత్వమా? ఈ నేపథ్యంలో నీళ్ల కోసం నిప్పులు పుట్టించిన తెలంగాణ ఉద్యమ గుర్తులను మరోసారి నెమరువేసుకోవాల్సి వస్తున్నది. ఏపీ, తెలంగాణ మధ్య నిప్పు రాజేస్తున్న బనకచర్లపై మరో ఉద్యమానికి బరిగీసి కొట్లాడాల్సిన తరుణం ఆసన్నమైంది. నదీ జలాలను పంచుకునే విషయంలో సంబంధిత రాష్ట్రాల మధ్య పరస్పర అవగాహన ఉండాలి. జలాల సమాచారం పారదర్శకంగా ఉండాలి. జల వివాదాలను పరిష్కరించడానికి సమగ్ర విధానాన్ని అనుసరించాలి. కానీ, వీటన్నింటినీ పట్టించుకోకుండా కేంద్రంలో బలం ఉంది కదా అని, తెలంగాణపై మరోసారి బాబు కుట్రలు చేస్తున్నారు. ఆయన కుట్రలను తెలంగాణ చూస్తూ ఊరుకోదు కాక ఊరుకోదు. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లోని నదుల్లో ప్రవహించే నీటి పరిమాణాన్ని లెక్కించి, నీటి లభ్యతను తేల్చి ఆయా రాష్ట్రాలకు జలాల కేటాయింపులు చేసేందుకు నదీ ట్రిబ్యునళ్లు ఏర్పాటయ్యాయి. ఇలా దేశంలో దాదాపు ఎనిమిది ట్రిబ్యునళ్లు ఉన్నాయి. వీటిలో ప్రస్తుతం ఐదు మనుగడలో ఉన్నాయి. కానీ, ఏ ట్రిబ్యునల్, ఏ అంతర్రాష్ట్ర చర్చల్లేకుండా బనకచర్లను నిర్మించే కుట్రకు చంద్రబాబు తెరలేపారు. సాహసం చేశారు. దీన్నిబట్టి తెలంగాణ పట్ల ఆయనకున్న వ్యతిరేక ధోరణిని అర్థం చేసుకోవచ్చు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి తెలంగాణలో గోదావరి జలాల వినియోగాన్ని కుట్రపూరితంగా తగ్గించి చంద్రబాబుకు సీఎం రేవంత్ సహకరిస్తున్నారు. ఒక జాతీయ ప్రాజెక్టు చేపట్టాలన్నా, ఆయా రాష్ట్రాలు కేంద్ర జల సంఘం అనుమతితో ప్రాజెక్టులను నిర్మించాలన్నా అన్నింటికంటే ముందుగా రేకెత్తే ప్రశ్న నీటి కేటాయింపులు ఉన్నాయా? అని. ఈ నీటి కేటాయింపులు ట్రిబ్యునల్ ఆధారంగానే జరుగుతాయి. అందుకే ఇప్పటివరకు కేంద్రం అనుమతులు ఇచ్చిన ప్రతి ప్రాజెక్టుకు ట్రిబ్యునల్ నీటి కేటాయింపులే ప్రామాణికం. కానీ, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, జాతీయ నీటి ప్రమాణాలకు భిన్నంగా చంద్రబాబు చెప్తున్న వృథాజలాల ఆధారిత బనకచర్లకు మోదీ ప్రభుత్వం అనుమతులు ఎలా ఇస్తుంది? ఏటా వర్షాకాలంలో సముద్రంలోకి వృథాగాపోతున్న గోదావరి వరద జలాలను రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తరలించేందుకు గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణా నదిపై ఎగువ ప్రాజెక్టుల కారణంగా నీళ్లు సరిగ్గా రావట్లేదు. మరోవైపు గోదావరి నుంచి సగటున ఏటా 2 వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిసిపోతున్నాయి. ఇందులో 200 టీఎంసీలను వరదల సమయంలో మళ్లించాలనేది ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశంగా ఏపీ ప్రభుత్వం చెబుతున్నది. కానీ, ఇక్కడే ఏపీ సర్కారు కుట్రలు దాగి ఉన్నాయి. గోదావరిలో ఏటా 2 వేల టీఎంసీల వరద జలాలు సముద్రంలో కలుస్తున్నాయని ఏపీ చెబుతున్నది. కానీ, ఎగువన తెలంగాణ సహా మిగిలిన రాష్ట్రాలకూ ఏపీలాగా వృథా జలాలపై వాటా ఉంటుంది.రాయలసీమలోని 80 లక్షల మందికి తాగునీటితో పాటు కొత్తగా మూడు లక్షల హెక్టార్ల ఆయకట్టుకు నీరందించడం, నాగార్జున సాగర్ కుడి కాలువ, వెలిగొండ, తెలుగు గంగ, గాలేరు నగరి, కేసీ కెనాల్ కింద 22 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంతో రూ.80,112 కోట్లతో ఈ ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించింది. ఈ మేరకు కేంద్ర జల్ శక్తి శాఖకు ఏపీ ప్రభుత్వం నివేదిక ఇచ్చింది. దీనికి ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన (పీఎంకేఎస్‌వై), యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్స్ ప్రోగ్రాం (ఏఐబీపీ) కింద సహాయం అందించాలని కోరుతూ కేంద్రానికి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఇంట్రా స్టేట్ లింక్ (రాష్ట్ర పరిధిలో అనుసంధానం) ప్రాజెక్టు కింద నిధులివ్వాలని కోరారు. దీనిపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో కూడా సీఎం చర్చించారు. మూడు దశల్లో గోదావరి–బనకచర్ల అనుసంధానం చేపట్టనున్నట్టు ఏపీ ప్రభుత్వం ఆ ప్రతిపాదనల్లో పేర్కొంది. మొదటి దశలో పోలవరం నుంచి కృష్ణా నదికి జలాలను మళ్లిస్తారు. ఇందుకోసం పోలవరం కుడి కాలువ సామర్థ్యాన్ని పెంచుతారు. ప్రస్తుతం కుడికాలువ సామర్థ్యం 17,500 క్యూసెక్కులు ఉండగా, దాన్ని 38,000 క్యూసెక్కులకు పెంచుతారు. కొత్తగా 25 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో పోలవరం కుడి కాలువకు సమాంతరంగా వరద కాలువ తవ్వుతారు. రెండో దశలో కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాల్వలో 80వ కిలోమీటరు వద్ద నీటిని కలుపుతారు. ఈ కాలువను 80 కిలోమీటర్ల నుంచి 96.5 కిలోమీటర్ల వరకు సామర్థ్యాన్ని పెంచి జలాలను తరలిస్తారు. మూడో దశలో బొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నల్లమల అరణ్యం మీదుగా బనకచర్ల రెగ్యులేటర్‌కు తరలిస్తారు. ఇందుకోసం నల్లమల అడవుల్లో 26.8 కిలోమీటర్ల మేర సొరంగం ద్వారా నీటిని మళ్లిస్తారు. మొత్తంగా తొలి దశ పనులకు రూ.13,511 కోట్లు, రెండో దశ పనులకు రూ.28,560 కోట్లు, మూడో దశ పనులకు రూ.38.041 కోట్లు మొత్తంగా రూ.80,112 కోట్ల వ్యయం అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందుకోసం 48 వేల ఎకరాల భూసేకరణ జరుపుతున్నారు. ఇందులో 17 వేల ఎకరాల అటవీ భూమి కూడా ఉంది. ఈ బనకచర్ల ప్రాజెక్టులో నీటిని ఎత్తిపోసేందుకు 4 వేల మెగావాట్ల విద్యుత్తు అవసరమని ప్రభుత్వం ఆ నివేదికలో పేర్కొంది. అంటే పేరుకు గోదావరి నీళ్లే అయినా ఇత్తేసి పొత్తుకూడి కృష్ణా జలాలకు సూటి పెడుతున్నారని చెప్పాలి. సముద్రంలో కలిసే వృథా జలాలకు కేంద్రం అనుమతులు ఇచ్చి, నిధులు సమకూరిస్తే భవిష్యత్తులో మిగిలిన రాష్ట్రాలు కూడా సముద్రంలో కలిసే జలాల ఆధారంగానే ప్రాజెక్టులను రూపొందించుకుంటాయి. ఇదే జరిగితే ఎగువ రాష్ట్రాల హక్కుల్ని కాపాడేదెవరు? ప్రధానంగా కృష్ణాలో కూడా ఈ ఏడాది (2024–25) 858 టీఎంసీలు సముద్రంలో కలిశాయి. 2023–24 నీటి సంవత్సరంలో 72 టీఎంసీలు, 2022–23 నీటి సంవత్సరంలో 765 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి. మరి వీటి ఆధారంగా తెలంగాణ గాని, ఇతర రాష్ట్రాలు గాని ప్రాజెక్టుల రూపకల్పన చేస్తే కేంద్రం అనుమతి ఇస్తుందా? కావేరికి గోదావరి జలాలను తరలించాలని కేంద్రం తాపత్రయ పడుతున్నది. కేంద్రం బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టే ఇచ్చి కావేరీ అనుసంధానాన్ని తెరపైకి తెస్తే దక్షిణాది రాష్ట్రాల జలాల పంపిణీల్లో మరిన్ని చిక్కుముళ్లు, వివాదాలు రాజుకుంటాయి. వైఎస్ హయాంలో వరద జలాల ఆధారంగా పోతిరెడ్డిపాడు విస్తరణ జరిగింది. కృష్ణా బోర్డు ముందు ఏపీ పోతిరెడ్డిపాడుకు నీటి కేటాయింపులు ఉన్నట్టు గిరిగీసి మరీ ఏటా వందల టీఎంసీలను శ్రీశైలం నుంచి తరలిస్తున్నది. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్తు కేంద్రంలో కరెంటు ఉత్పత్తి చేస్తే పోతిరెడ్డిపాడుకు నీళ్లు అందడం లేదని, వెంటనే నిలిపివేయాలని బోర్డుకు ఫిర్యాదు చేస్తున్నది. ఇట్లాగే భవిష్యత్తులో బనకచర్ల, కావేరికి నీళ్లు సరిపోవడం లేదని, వెంటనే కాళేశ్వరం, దేవాదుల ఎత్తిపోతలను నిలిపివేయాలని ఫిర్యాదులు చేసే పరిస్థితులు కూడా దాపురించే ప్రమాదం ఉంది. పోలవరంలో బచావత్ ట్రిబ్యునల్ అవార్డు మేరకు ఎగువ రాష్ట్రాలకు కృష్ణాజలాల్లో వాటా పెంచినట్లుగా ఇందులోనూ వాటా ఇస్తారా? అసలు గోదావరిలో శాస్త్రీయంగా ఎంత నీటి లభ్యత ఉన్నది? ఎగువ రాష్ట్రాల ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలు ఏమిటనే లెక్కలు తీయాలి. అవన్నీపోగా మిగులు ఉన్నాయని తేలితే బనకచర్లకు కేంద్రం అనుమతులు ఇవ్వాలి. తద్వారా ఆ ప్రాజెక్టుకు ఎంత నీళ్లు కేటాయిస్తారో, అంతమేర కృష్ణా జలాల్లో తెలంగాణకు అదనపు వాటా ఇవ్వాలి. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించాలన్న ఆంధ్రప్రదేశ్ కుట్రలు ఇక్కడ స్పష్టంగా కనిపిస్తున్నాయి. గోదావరి జల వివాద ట్రిబ్యునల్ అవార్డుకు, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి ఈ ప్రాజెక్టు వ్యతిరేకం. తమిళనాట రాజకీయ ప్రయోజనాలు పొందాలనే ఉద్దేశంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గోదావరి–కావేరి అనుసంధాన ప్రాజెక్టును తెరపైకి తెచ్చింది. దీనిపై కేసీఆర్ హయాంలోనూ కేంద్రంలోని నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ అథారిటీ

# మా కూడు లాక్కుంటరా?



తెలంగాణ బీసీ జాబితాలోకి వచ్చేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్న బలిజ, కళింగ, కొప్పుల వెలమ, తూర్పు కాపు, శెట్టిబలిజ తదితర వర్గాల ప్రజలు, వారి తరఫున మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులకు నాదొక ప్రశ్న. తూర్పు కాపులను బీసీల్లో చేర్చవద్దని ఆందోళనలు చేసిన మీరు మా తెలంగాణలో బీసీ జాబితాలో వారిని చేర్చాలని ఎలా డిమాండ్ చేస్తారు? 2017 మార్చి 20న అమలాపురంలోని శ్రీరాంపురంలో ప్రస్తుత ఏపీ కార్మిక శాఖ మంత్రి సుభాష్ అధ్యక్షతన బీసీ సంఘాల నేతృత్వంలో ఆందోళనలు జరిగింది నిజం కాదా? కార్మిక శాఖ మంత్రికే కాదు, టీడీపీ, జనసేన, బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలనూ ఇదే ప్రశ్న అడుగుతున్నా. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ నుంచి చేరాలనుకుంటున్న మీతో పోలిస్తే మా తెలంగాణ ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యా, రాజకీయ, ఉద్యోగపరంగా వెనుకబడిపోయారు. అందుకే మీ మూలంగా తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ, యువతకు, మొత్తంగా తెలంగాణ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతున్నదనే కారణంగా తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకున్నది. స్వరాష్ట్రం ఏర్పడింది. 'నీళ్లు, నిధులు, నియామకాలు' నినాదమంటే అన్ని రకాల వనరులు అని అర్థం. 2016లో ఏపీ బీసీ జాబితాలోని ఏడు తెలంగాణ బీసీ కులాలను తొలగించారు. మీరు మీ రాష్ట్రంలో మా తెలంగాణ బీసీ కులాలను ఉంచి, ఇక్కడ డిమాండ్ చేయడంలో ఒక అర్థముంటుంది. ఇప్పటికే సరిహద్దు ప్రాంతాల్లో దళిత, బీసీ, గిరిజన, మైనారిటీల పేరుతో చాలామంది దొడ్డిదారిన చేరిపోయారు. కల్మష మెరుగని తెలంగాణ ప్రజలను ఈ విధంగా మోసం చేయడం న్యాయమా? మీ చేరిక వల్ల బీసీల విద్యకు తీవ్రమైన ఆటంకం కలుగుతుంది. జాతీయ/రాష్ట్ర విద్యాసంస్థల్లో సీట్లన్నీ మీ విద్యార్థులే తన్నుకుపోతారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లలోనూ తెలంగాణ వారికి అన్యాయం జరుగుతుంది. ఇప్పుడు తెలంగాణలో చేరాలనుకుంటున్న కళింగ, వెలమ, రెడ్లు, కమ్మ సామాజికవర్గాలు క్రీ.శ.1323–1724 మధ్యకాలంలో ఆంధ్రా ప్రాంతంలో రాజ్యాలు ఏలినవే. చారిత్రక క్రమంలో దొడ్డిదారిన వీళ్ల వివిధ కులాల పేర, ఇంటి పేర లేదా వృత్తి పేరిట బీసీల్లో చేరిపోయారు. ఉద్యోగాలే కాదు, రాబోయే రోజుల్లో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రాజకీయ పదవులనూ వారు ఎత్తుకుపోయే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే బీసీ జాబితాలో చేరిన తర్వాత వాళ్లు కూడా తెలంగాణవారవుతారు. అసలు వాళ్లను తెలంగాణలోకి ఎందుకు ఆహ్వానం పలకాలి? వారు వచ్చేది రాశిపై పడి దోచుకుతినడం కోసమే కదా? తెలంగాణ భూమితో, సామాజిక అస్తిత్వంతో సంబంధాలు ఉన్నప్పుడు మాత్రమే తెలంగాణవాళ్లు అవుతారు. నిజానికి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో ప్రత్యేకమైన ఒక జాబితాను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించి అమలు చేస్తున్నాయి. ఆ రాష్ట్ర ప్రజల అస్తిత్వం, సామాజిక స్థితిగతుల ఆధారంగానే ఇది జరుగుతున్నది. దాని ఆధారంగా చూసుకున్నా మీరు తెలంగాణవాళ్లు కాదని తేలిపోతుంది. 11వ శతాబ్దం కంటే ముందు నుంచే మీ అస్తిత్వం అక్కడే ఉంది కదా? 50 ఏండ్ల నుంచి తెలంగాణలో ఉన్నామంటున్న మీరు మీ ప్రాంతంలో ఉన్న బీసీ జాబితాలోని మీ వాటానేమైనా తీసుకొస్తున్నారా? సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా చూసినా, ఏ రూపంలో చూసినా తెలంగాణ బిడ్డలకు అన్యాయాన్ని తలపెట్టడానికే వస్తున్నారని చెప్పక తప్పదు. ఇక్కడి బీసీలు తమకు దక్కాల్సిన స్థాయిలో వాటా దక్కలేదని పోరాటాలు నిర్మిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సందట్లో సడేమియాలాగా మీ వలసవాదంతో మా వాటా కొల్లగొడతారా? మా నోటికాడి ముద్దని ఎత్తుకుపోతారా? అసలు బీసీ సంఘాలు దీనికి ఎందుకు ఒప్పుకుంటున్నాయి? ఏమైనా లోపాయికారి ఆర్థిక ఒప్పందం

## విద్యార్థులకు డైరీ లు, పాఠశాలకు
# ఫర్నిచర్ పూర్వ విద్యార్థుల వితరణ





సింహాద్రిపురం **కదిలించే వార్త/ జులై 03:** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలకు అవసరం అయిన ఫర్నిచర్ మరియు విద్యార్థులకు అవసరం అయిన డైరీ లు వితరణ గా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి గారి కి అందజేశారు.తమని ఉన్నత స్థానాలకి చేర్చిన పాఠశాలకు పూర్వ విద్యార్థులు ఈవిధంగా రుణం తీర్చుకోవడం పై పాఠశాల యాజమాన్యం ,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.వారిని చూసి ప్రతి విద్యార్థి స్ఫూర్తి పొందాలని సూచించారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



పులివెందుల **కదిలించే వార్త/ జులై 03:** పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన
# పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి




పులివెందుల**కదిలించే వార్త/ జులై 03:** పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) గురువారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజాదర్బార్ నిర్వహించారు.లి ఈ సందర్భంగా ప్రజలు వారి వారి సమస్యలపై బీటెక్ రవి కి అర్జీలు అందించి సమస్యలు తెలియజేశారు. ప్రజా సమస్యలపై స్పందించిన బీటెక్ రవి తప్పకుండా ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా దర్బార్ లో సింహాద్రిపురం మండలం గురిజాల గ్రామానికి చెందిన వెంకటరమణకు వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన ను అందజేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఐచ్చిక సెలవులు పాత పద్ధతిలోనే
# పాఠశాల యూనిట్ గానే ఉండాలి



రణస్థలం **కదిలించే వార్త/ జులై 03:**ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణమూర్తి జి.రమణలి ఐచ్చిక సెలవులు అనేవి క్యాలెండర్ సంవత్సరానికి సంబంధించినవి అని సంవత్సరం మధ్యలో పాఠశాల యూనిట్ గా ఉండాల్సిన ఐచ్చిక సెలవులపై విద్యాశాఖ ఉన్నతాధికారులు ఏకపక్షంగా మౌఖిక ఆదేశాలతో రద్దుచేసి వ్యక్తిగతంగా ఉపయోగించుకోమనడం సరికాదని అటువైపు ప్రభుత్వంతోను ఇటు ఉపాధ్యాయ సంఘాలతోనూ చర్చించకుండానే ఈ మధ్య పరిపాటిగా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉన్నతాధికారులు నిర్ణయాన్ని తప్పుపట్టారు. 20 మంది ఉపాధ్యాయులు ఉన్న ఒక ఉన్నత పాఠశాలలో ఓహెచ్లు వ్యక్తిగతంగా వాడుకున్న సందర్భంలో పదిమంది ఒకేసారి సెలవు వినియోగించుకోగలరా అని వారు ప్రశ్నించారు.ఏకోపాధ్యాయుడు అసలు ఐచ్చిక సెలవులను వినియోగించుకోగలరా అని ప్రశ్నించారు. ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటే ఇప్పటికి 6 రోజులు ఓహెచ్ శెలవులు లున్నాయి వాటిని ఇద్దరూ 5 ఓహెచ్ లు ఎలా ఉపయోగించుకోగలరని అధికారులను ప్రశ్నించారు. సాధారణంగా వచ్చే పండగ దినాల్లోనే ఐచ్చిక శెలవులు ఇస్తుంటారు మరి ఈ పండగ దినాలతో విద్యార్థులకు సంబంధం లేదా? రాష్ట్రంలో 40 శాతం బడులు ఏకోపాధ్యాయులతోనే నడుస్తున్నాయి అటువంటి సందర్భంలో ఓహెచ్లు వ్యక్తిగతంగా వాడుకోవడం సాధ్యమయ్యే పని కాదని అధికారులు ఈ విషయంలో పునరాలోచించి మునిపుటి లాగే ఓహెచ్లు పాత పద్ధతిలోనే వాడుకునేలా అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోఉచిత కంటి వైద్య శిబిరం



ఆత్మకూర్/ **కదిలించే వార్త/ జులై 03:**ఆత్మకూర్ కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ నవీన్ తెలియజేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శరత్ కంటి ఆసుపత్రి వైద్య బృందంతో ఖాతాదారులకు గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి జబ్బులు ఉన్న వారిని గుర్తించడం జరుగుతుందన్నారు వారికి అద్దాలు ,మందులు అందజేస్తామన్నారు. కంటి ఆపరేషన్ చికిత్సలు అవసరమైన వారికి శరత్ కంటి ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ




ఆత్మకూర్/ **కదిలించే వార్త/ జులై 03:** హనుమకొండ జిల్లా ఆత్మకూర్ ప్రభుత్వ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో నూతనంగా 2025 - 26 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ ఆత్మకూరు కళాశాలలో ఉన్నటువంటి సదుపాయాలను విద్యార్థిని, విద్యార్థులు సంపూర్ణంగా ఉపయోగించుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరం నుండి ఎంపీసీ, బైపిసి గ్రూపులు కూడా రావడం వలన పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశాలు తీసుకునేలా విద్యార్థులందరూ తమ తోటి విద్యార్థులకు తెలియజేసి గ్రామీణ పేద విద్యార్థులను ఆత్మకూరు కళాశాలలో చేర్పించాలని కోరారు.

# టీడీపీ బలోపేతానికి మరో అడుగు సత్యవేడు నియోజకవర్గానికి కొత్త ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డిని నియమించారు



సత్యవేడు **కదిలించే వార్త/ జులై 03:** నూతన సత్యవేడు టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్గా కూరపాటి శంకర్ రెడ్డి నియమిం చబడిన సందర్భంగా ఎక్కువ శాతం పార్టీ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.పార్టీ బలోపేతం, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని మరింత శక్తివంతం చేసేందుకు ఆయన నాయకత్వం తోడ్పడుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.మర్యాద పూర్వకంగా శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనను కలిశారు. నియోజకవర్గ అభివృద్ధిలో శంకర్ రెడ్డి కీలక పాత్ర పోషించనున్నారని అభిప్రాయం వ్యక్తమైంది.శంకర్ రెడ్డి ని కలసిన వారిలో యుగంధర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి, భాషా,నరసరాజు,ఢిల్లీ ప్రకాష్,అయ్యప్ప రెడ్డి,బాబు రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సురేశ్ రెడ్డి,మహీధర్ రెడ్డి, రవి రెడ్డి, నాగయ్య,రమణయ్య,సుధాకర్,చెన్నై రమేష్ రెడ్డి, అదిశేషు, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కడప శ్రీ చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్( పి ఎస్ ఎఫ్ ) డిమాండ్



కడప **కదిలించే వార్త/ జులై 03:** కడప నగరంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కడప జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ కడప నగరంలో కార్పొరేట్ శ్రీ చైతన్య విద్యాసంస్థలు 14 బ్రాంచ్లు కలవు వాటిలో రాజీవ్ పార్క్ బ్రాంచ్ ప్రకాష్ నగర్ బ్రాంచ్ నెహ్రూ పార్క్ బ్రాంచ్ చించోకు బ్రాంచ్ బిల్డప్ సర్కిల్ బ్రాంచ్ వంటి అనేక బ్రాంచులకు క్రీడా మైదానాలు కానీ పార్కింగ్ ప్లేస్ గాని,బస్ ఫీజు , యూనిఫామ్ ఫీజు, డెవలప్మెంట్ ఫీజు, బుక్స్ ఫీజు నా పేరుతో విద్యను వ్యాపారం చేస్తూ ఉన్నారు .విద్యా హక్కు చట్టానికి భిన్నంగా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను నిలువుదోపిడీ లకు పాల్పడుతున్నారు అన్నారు.విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నారు అని అన్నారు. ఆర్.టి.ఈ విద్యాహక్కు చట్టం ప్రకారం పేద బడుగు బలహీన వర్గం విద్యార్థులకు చెందవలసిన 25శాతం ఉచిత సీట్లు కల్పించకుండా చేస్తున్న విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులు తల్లిదండ్రుల దగ్గర వేల రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కడప జిల్లాలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ విద్యాసంస్థలకు చుత్తులుగా మారి జూన్ అకాడమిక్ ఇయర్ మొదలయ్యి దాదాపు నెల అవుతున్నా కూడా ఇంతవరకు ఒక్క స్కూల్ కూడా విజిట్ చేసిన దాఖలాలు లేవు గాని ఇటు ఎంఈఓ గానీ అటువైపు తొంగి చూడకుండా వాళ్ళు ఇచ్చే మామూలుగా అలవాటు పడి ఎక్కడ గాని తనిఖీ చేసిన దాఖలు లేవు. అలాగే రిమ్స్ బైపాస్ రోడ్డు నందు గల శ్రీ చైతన్య రెసిడెన్షియల్ బ్రాంతులకు సంబంధించి హాస్టళ్లకు పర్మిషన్లు తీసుకోకుండా విద్యార్థుల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేస్తూ వారి యొక్క రక్త మాంసాలను పిండి పీడిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా మేము డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర యాన్యువల్ ఫీజ్ అడ్మిషన్ ఫీజు బుక్స్ పీస్ వంటి అనేక రకాల ఫీజులు పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోలేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఎస్పైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని.

ఏ.ఓ కి వక్ఫ్ పరిరక్షణ జేఏసీ వినతి పత్రం.



కడప **కదిలించే వార్త/ జులై 03:** ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపులో భాగంగా వక్ఫ్ పరిరక్షణ జేఏసీ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏ.ఓ.కి వక్ఫ్ పరిరక్షణ జేఏసీ ప్రతినిధి బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వక్ఫ్ పరిరక్షణ జేఏసీ జిల్లా కన్వీనర్ అహ్మద్ బాషా (బాబు భాయి) తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ విరుద్ధంగా తయారైన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఆరంభం అవ్వడం కోసం నేడు దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని సమర్పించాలని ఆయన అధికారులను కోరారు.వక్ఫ్ పరిరక్షణ జేఏసీ కడప సిటీ కన్వీనర్ మోలానా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం



మరియు ఇస్లాం కి వ్యతిరేకం, ఏ విధంగానైతే ఇతర మతాల వారి ఆస్తుల విషయంలో బిజెపి మరియు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఇతర మతస్తులకు వారి మత సంస్థలలో(టిటిడి )లో పని చేయటానికి నిరాకరిస్తుందో, అదే విధంగా ఇస్లాంకు సంబంధించిన వక్ఫ్ ఆస్తులను కాపాడాలని ఇతర మతస్తుల జోక్యం మంచిది కాదని అన్నారు, టిడిపి జనసేనలో ఉన్న ముస్లిం నాయకులు, ముస్లిం సమాజానికి ఇంత దగా చేస్తున్న పార్టీలలో ఏ స్వార్థంతో ముందుకెళ్ళుతున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ పరిరక్షణ జేఏ నగర జమియతుల్ ఉలేమా కార్యదర్శి మౌలానా సలావుద్దీన్, మజ్లిసే ఇల్మియా నాయకులు మౌలానా షబ్బీర్, జమియతే అహ్లే హదీసు సభ్యులు అన్వర్, కాంగ్రెస్ పార్టీ నసీరుద్దీన్, సి.పియం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్.సీ.పి నాయకుడు ప్రసాద్, ఎస్.డి.పి.ఐ నగర అధ్యక్షుడు జాబిర్ అలి ఖాన, కాంగ్రెస్ పార్టీ హమీద్ జేఏసీ కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# టిడిపి సంవత్సర కాలంలో ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుండా

ప్రజల వద్దకు వెళ్లడం సిగ్గుచేటు

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి




కడప **కదిలించే వార్త/ జులై 03:** సంవత్సర కాలంలో ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుండా ఘోరంగా వైఫల్యం చెంది ఇప్పుడు సుపరి పాలనా అంటూ ప్రజల వద్దకు వెళ్లడం సిగ్గు చేటని వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. కడప నగర శివార్లలోని వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయంలో పార్టీ జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్ట్ పై గురు శిష్యులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు ఒకరిపై మరొకరు పెట్టుకొని వివాదానికి తెరలేపారన్నారు. బాబుకు బనకచర్ల ప్రాజెక్ట్ పూర్తి చేయాలనే ఆలోచన లేదని, ఈ కారణంగా దీనిని వివాదాస్పదం చేస్తున్నారన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ఒక్క జగన్‌తోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు మోసపురిత వాగ్దానాలను తిప్పికొట్టాలన్నారు. సంక్షేమ పథకాలను విస్మరించిన చంద్రబాబు సుపరిపాలన అంటూ ప్రజల్లోకి వెళ్లడం సిగ్గు చేటన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు అప్పులు చేసినా సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు నో గ్యారెంటీ అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్ళాలన్నారు. త్రికరణశుద్ధితో సంక్షేమ పథకాలు కులాలు మతాలకు అతీతంగా అమలు చేసిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. తల్లికి వందనంలో సాంకేతిక కారణాల పేరిట దగా చేశారన్నారు. పోలీస్ పహారా మధ్య ఇంటింటికి సెక్యూరిటీ లేకుండా వెళ్ళితే ప్రజలు చొక్కా పట్టుకుంటారన్నారు. సుపరి పాలన అంటే ఏమిటో ప్రజలు చెబుతారని సూచించారు. అనంతరం బాబు ష్యూరిటీ%-%మోసం గ్యారంటీ పేరుతో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు



రవీంద్రనాథ్‌రెడ్డి,మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాష, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధతోపాటు మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుడికి అంత్యక్రియలు




కమలాపురం **కదిలించే వార్త/ జులై 03:** మండలం పరిధిలోని తిప్పలూరు గ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో బోచారి సుందర్రావు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే జమ్మలమడుగు పట్టణంలోని గత కొద్ది కాలంగా రోడ్డుమీద అనాధగా ఎండా,గాలి వానకు బిక్షటన చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ బోచారి సుందర్రావు (72) అనే వృద్ధుడు ఉండడం గమనించిన జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ సచివాలయ కానిస్టేబుల్ కు ఫిర్యాదు చేయడంతో వెంటనే వారు ఎద్దుల పెద్ద శేషమ్మ ఆశ్రమ నిర్వాహకుడు నాగేంద్ర కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వటం జరిగింది. అనంతరం. ఆయన అక్కడికి వెళ్లి ఆశ్రమానికి తీసుకురావడం జరిగింది. మరుసటి రోజు సాయంత్రం అనారోగ్యంతో ఆయన మరణించడం జరిగింది.ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు డాక్టర్ ఎన్.విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం మరియు అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాధగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని అన్నారు, ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొంటూ మానవత్వం కలిగిన మాకు దైవానుగ్రహంతోనే కార్యక్రమాలన్నీ ట్రస్ట్ ద్వారా చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎద్దుల ఆదిశేషయ్య సురేంద్ర , కన్నయ్య, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి11 ఏళ్ల పాలలపై ఇంటింటా ప్రచారం.



పామిడి **కదిలించే వార్త/ జులై 03:** మండలపరిధిలోనిఎద్దులపల్లి గ్రామంలో గురువారం బిజెపి మండల అధ్యక్షులు చౌహాన్ అంజి నాయక్ ఆధ్వర్యంలో భారతదేశ ప్రధానమంత్రిగా 11 ఏళ్ల సుపరిపాలనపై ఇంటింటా కరపత్రాల రూపంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి దిశా దశ బిజెపి పాలన సురక్షితమని లేకుంటే శత్రు దేశాలైన పొరుగు దేశాలకు బలైపోదుమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎం కె. కుమారస్వామి ఉపాధ్యక్షులు మల్లికార్జున ఆచారి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సభ్యురాలు పూజారి లక్ష్మీదేవి గుండాల లక్ష్మి ఎర్రి స్వామి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి.



పామిడి **కదిలించే వార్త/ జులై 03:** సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు పరచాలని అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తక్షణమే కల్పించాలని సిపిఐ శాఖ మండల నాయకురాలు సారాంబి డిమాండ్ చేసింది. సూపర్ సెక్స్ లో భాగంగా నివేశ స్థలాలు లేని వారికి స్థలాల మంజూరు చేయాలని అర్హులైన మహిళలందరికి నెలకు 1500 రూపాయలు ప్రకారం మంజూరు చేసి పంపిణీ చేయాలని తెలిపారు.మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని పీర్ల మకాణం దగ్గర గురువారం ఏర్పాటు చేసిన మహిళా సంఘం సమావేశంలో ఆమె మాట్లాడుతూ వృద్ధులు వికలాంగులు ప్రభుత్వ చౌక ధాన్యపు దుకాణం దగ్గరకు వెళ్లి గంటలు తరబడి బియ్యం వేయించుకోలేకపోతున్నారని, గతంలో మాధరి ఇంటి దగ్గరకే వచ్చి సరఫరా చేయవలసిందిగా డిమాండ్ చేశారు. నిరుపేదలు బ్రతకడం కష్టతరమైనదని నివాసం ఉంటున్న గృహాలకు బడుగులు ఇవ్వడం భారమైందని ఆవేదన వ్యక్తపరిచారు. అర్హులైన నిరుపేదలకు నివేశ స్థలాలు మంజూరు చేసి నిర్మించుకొనుటకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డ్వాక్రా రుణాలు మాఫీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు సారాంబి తో పాటు పలువురు మహి లు పాల్గొన్నారు.

# పంటల బీమా విడుదల చేయాలి

వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి



పులివెందుల అర్బన్: **కదిలించే వార్త/ జులై 03:** ఖరీఫ్, రబీ పంటలకు సంబంధించి బీమా విడుదల చేయాలని వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి డిమాండ్ చేశారు. గతేడాది ఖరీఫ్ సీజన్ లో వేరుశనగ, పత్తి, కంది, మినుము రైతులు పంటలు వేశారన్నారు. దాదాపు ఎకరాకు రూ. 30 వేలు పెట్టుబడి ఖర్చు వచ్చిందని, వర్షాలు లేని కారణంగా పంటలు ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందన్నారు. అలాగే రబీ సీజన్ లో ఆశించిన పంటలకు దిగుబడులు రాక పోవడంతో పూర్తిగా నష్ట పోయారన్నారు. దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్, రైతులపై భారం పడకుండా బీమా ని ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా, అన్నదాత సుఖీభవ ఇంతవరకు రైతులకు అందజేయ లేదన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్న రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, ఇప్పటికైనా అన్నదాత సుఖీభవ, పంటల బీమా ను విడుదల చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## 15వ డివిజన్లో సుపరిపాలన తొలి అడుగు పర్యటన

కొండా సుబ్బయ్య



కడప **కదిలించే వార్త/ జులై 03:** 15వ డివిజన్ నందు డివిజన్ ఇంచార్జి కొండా సుబ్బయ్య ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆదేశా అంశారం పరిపాలన తొలి అడుగు ఇంటింటికి వెళ్లి 1 సంవత్సరం టిడిపి చేసినస సంక్షేమ అభివృద్ధిపై పథకాలపై 15 డివిజన్లోని శివానందపురం కాలనీ యందు ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకోగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చాలా బాగుంది . ఇప్పుడు వచ్చిన పథకాలన్నీ మాకు అందాయి రోడ్లు కరెంటు నీళ్లు రేషన్ బాగున్నాయి. కాకపోతే మా ఏరియాలో డ్రైనేజీ కాలువలు సరిగా లేక కొద్దిగా ఇబ్బంది అవుతుంది అని వారు చెప్పగా వాటిని అప్పుడే సంబంధిత అధికారులకు కొండా సుబ్బయ్య ఫోన్ చేసి విషయం తెలియజేయగా వారు రేపే కాలవలు క్లీన్ చేస్తామని చెప్పారు.

## దేవుని కడప లో వారాహి దేవి మహా శాంతి యాగం...



కడప **కదిలించే వార్త/ జులై 03:** లోక కల్యాణర్ధం, లోక క్షేమార్ధం సమస్త అతివృష్టి, అనావృష్టి, ప్రకృతి వైపరీత్యా, శత్రు దోష నివారణకు వారాహి దేవి మహా శాంతి యాగం నిర్వహించడం జరిగిందని అర్చక సమైక్య జిల్లా అధ్యక్షులు విజయభట్టర్ అన్నారు. కడప జిల్లా అర్చక పురోహిత ఐక్యవేదిక కడప జిల్లా విశ్వహిందూ పరిషత్ అర్చక పురోహిత మందిర ఏపీబిఎస్ఎస్ఎస్ బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో వరాహి దేవి మహా శాంతి యాగం నిర్వహించబడిందని తెలిపారు. దేవుని కడపలోని శ్రీ వేదమాత గాయత్రి దేవస్థానంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శాంతి యాగం నిర్వహించి భక్తులకు వేద ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రకంటి ప్రభాకర్ శర్మ, కళ్యాణపురం విజయ బట్టర్, సరస్వతుల శివ సత్య కుమార్ శర్మ, సిద్ధవటం రవి ప్రసాద్ శర్మ, జగన్నాథం మురళీ శర్మ, మధురభారతం సుధీర్ శర్మ, అక్షింతల సాగర్ శర్మ, ముంజి శ్రీకాంత్ చర్లపల్లి, చరణ్ శర్మ, భాగవతుల సుబ్బయ్య శర్మ, పొన్న తోట కిరణ్ కుమార్ శర్మ, చిన్మయ రామ్, రాజేంద్రన్ కేశవ, అప్పజోడు శ్రీనివాస శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## దొంతి పై అభిమానం చాటుకున్న కార్యకర్త

కాంగ్రెస్ కార్యకర్త గ్రామ పార్టీ అధ్యక్షుడు మదనచారి)




నల్లబెల్లి **కదిలించే వార్త/ జులై 03:**నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పై అభిమానం చాటుకున్న ముచ్చింపుల తండాకు చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సంకోజ్. మదన చారి. దొంతి మాధవరెడ్డి వీరాభిమాని అయినా నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామానికి చెందిన మదన చారి ( ముచ్చింపుల తండా గ్రామపాటి అధ్యక్షుడు ) మాధవ రెడ్డికి మంత్రి పదవి రావాలంటూ వినూత్నంగా చెక్కపై మాధవరెడ్డి ముఖచిత్రాన్ని చెక్కించి బహుమతిగా ఇచ్చి అభిమానం చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో దొంతి.అవియుక్త్ రెడ్డి, దేగల కృష్ణ, నల్లబెల్లి గ్రామపటి అధ్యక్షుడు బత్తిని మహేష్, కుస బాబు రెడ్డి, కొండాయలు పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎరుకల నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎంపీడీవో కు వినతి పత్రం అందించిన మాజీ సర్పంచులు




ఆత్మకూర్/కదిలించే వార్త/ జులై 03: ఆత్మకూరు మండల ఎంపీడీవో కు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, లికమల రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో 2019 నుండి 2024 వరకు గల పదవి కాలంలో వారి యొక్క గ్రామాల్లో చేసినటువంటి పనులు వాటికి సంబంధించినటువంటి పెండింగ్ బిల్లులు ఇప్పియవలసిందిగా కోరుతూ ,అలాగే పెండింగ్ బిల్లులు ఇప్పించేంతవరకు స్థానిక సంస్థలు ఎన్నికలు జరుపవద్దని ఆత్మకూరు మండల ఎంపీడీవో కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొనడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి కలిసిన వైఎస్ఆర్ సిపి

## ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు



పామిడి కదిలించే వార్త/ జులై 03: పామిడి వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ జిల్లా ప్రదానకార్యదర్శిసాకే ఓబులేసు మర్యాద పూర్వకంగా మాజీ శాసనసభ్యులు అనంత వెంకట్రామిరెడ్డి గారిని, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతమ్మ అక్క వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి. పూలమాలవేసి శాలువాతో సత్కరించి.......... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పదవుల భర్తీలో భాగంగా నాకు వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంతవెంకట్రామిరెడ్డి నియోజకవర్గంలో తాజా పరిణామాలపై చర్చించి.... వైఎస్ఆర్సిపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి బీసీ నాయకులు బొట్టు రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే పార్టీ నూతన కమిటీలను ప్రకటిస్తాం

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన

పార్టీ పరిశీలకులతో కలిసి అర్బన్ కార్యాలయంలో సమావేశం

కమిటీల ఎంపిక తుది దశకు వచ్చిందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం అర్బన్, కదిలించే వార్త/ జులై 03: అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలు ఎంపిక తుది దశకు వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పార్టీ సంస్థాగత ఎన్నికల పై అర్బన్ టీడీపీ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు కర్నూల్ అర్బన్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, కుమ్మర సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పోతులయ్య, అనంతపురం నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి నూతన కమిటీల ఎంపికపై చర్చించారు. నగర కమిటీ, క్లస్టర్ ఇన్చార్జిలపై కసరత్తు నిర్వహించారు. ఇప్పటికే నూతన కమిటీలు ఎంపిక తుది దశకు వచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. తొందర్లోనే నగర కమిటీ, క్లస్టర్ ఇంచార్జిలు, మరియు డివిజన్ ఇన్చార్జిలను ప్రకటిస్తామని చెప్పారు. ఇందుకోసం అందరి అభిప్రాయాలు స్వీకరించామని.. పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్క నాయకునికి అన్యాయం జరగదని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.



# ఎస్ హెచ్ జి బృందాల జీవనోపాధికి వార్షిక రుణ కార్యచరణ ప్రణాళిక మరియు సూక్ష్మ రుణ ప్రణాళిక అమలు చేయాలి.

ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో ప్రజా అవగాహన పెంచాలి.

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ః-



పుట్టపర్తి, కదిలించే వార్త/ జులై 03: ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో ప్రజా అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. గురువారం విజయవాడ నుండి రాష్ట్ర ప్రధాన కారదర్శి కె. విజయనంద్ అన్ని జిల్లా కలెక్టర్లతో పి4, ఎస్ హెచ్ జి లకు అన్యువల్ క్రెడిట్ లైవ్ హుడ్ యాక్షన్ ప్లాన్ మరియు మైక్రో క్రెడిట్ ప్లాన్, పోషన్ ట్రాకర్, బాల సంజీవని, సోలార్ ప్రోజెక్టుల భూసేకర, పీఎం సూర్యఘర్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ హెచ్ జి బృందాలకు జీవనోపాధి వార్షిక రుణ కార్యాచరణ ప్రణాళిక మరియు సూక్ష్మ రుణ ప్రణాళిక అమలుకు ప్రభుత్వ మార్గ దర్శకాలపై అవగాహన పెంచుకొని ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో చేపట్టిన సౌర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను వేగవంతంగా చేయాలని అన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజల నుండి స్పందన సానుకూలంగా సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రత్యేక చొరవ చూపాలని అన్ని శాఖల జిల్లా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ సారథి డి, ఆర్ డి ఎ పి డి నరసయ్య, విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్, మైనింగ్ శాఖ డిడి పెద్దిరెడ్డి, డి.ఎస్.ఓ వంశీకృష్ణ, ఎస్ డి సి లు సూర్యనారాయణ రెడ్డి, రామసుబ్బయ్య, వ్యవసాయ శాఖ జెడి సుబ్బారావు , డిపిఓ మమత, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్-






పుట్టపర్తి- కదిలించే వార్త/ జులై 03: - ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని క్షయ వ్యాధి గ్రస్తులతో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టిక ఆహార పదార్థాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో 1172 మంది టీబీ పేషెంట్లు చికిత్స పొందుతున్నారని అన్నారు. వారికి జిల్లాలో గల రెండు కంపెనీల సహకారంతో పౌష్టికాహారం ఆరు నెలల చొప్పున అందించనున్నారు. ప్రతి పేషంటు పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు కూడా తీసుకోవాలని అలాగే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. తొలుత జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ క్షయ వ్యాధి రోగులకు 1 కేజీ కంది బేడలు, 1 కేజీ రాగి పిండి, 1 కేజీ గోధుమపిండి, 1 కేజీ శెనగపిండి, 1 కేజీ వేరుశెనగ నూనె, 30 కోడిగుడ్లు, 250 గ్రాముల చిక్కి బర్ఫీలు, 1 కేజీ శనగలు, 8 రకాల పౌష్టికాహార పదార్థాల కిట్టును క్షయ వ్యాధి గ్రస్తులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పాన్సర్స్ సింగ్వా కంపెనీ ప్రతినిధులు శ్రీరాములు, ఏజీ అండ్ పి కంపెనీ ఆదిత్య, డిఎస్ఓ వంశీకృష్ణ, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మధుసూదన్, డి ఎల్ ఏ టి ఓ డాక్టర్ ఎస్ ఏ సునీల్ కుమార్, ఎం ఓ డి టి సి డాక్టర్ గాయత్రి, టీ బి సిబ్బంది మరియు టీబి పేషెంట్స్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి గురించి మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్త

మేయర్ వసీంకు అర్బన్ టీడీపీ నేతల హెచ్చరిక

ఆయన మీలాగా ఏదిపడితే అది మాట్లాడరు

మీరు మంచి చేసి ఉంటే 11సీట్లకు ఎందుకు పరిమితం అవుతారు

ముందు అనంత ఫోబియా నుంచి బయటకొచ్చి చూడు




అనంతపురం అర్బన్, కదిలించే వార్త/ జులై 03: ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురించి మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు మేయర్ వసీంని హెచ్చరించారు. బుధవారం రోజు మేయర్ వసీం చేసిన వ్యాఖ్యల మీద టీడీపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. అర్బన్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ రాజారావులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ బుద్ధి లేని పనులు చేస్తున్నాడు కాబట్టే ఆయనకు బుద్ధి లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపెట్టిపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలో మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ఇలాంటి సమయంలో రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో లాంటి కార్యక్రమాలు పెడితే ఎవరైనా ఇలాగే మాట్లాడుతారన్నారు. మీరు చెప్పినట్టుగా ఐదేళ్లలో మీరు అంత మంచి చేసి ఉంటే ఎందుకు 11సీట్లకు పరిమితం చేస్తారని ప్రశ్నించారు. వసీం మేయర్ గా ఎన్నికై నాలుగేళ్లు గడిచినా ఇంకా ఆయన అంకుల్ అనంత వెంకట్రామిరెడ్డి ఫోబియా నుంచి బయటకు రావడం లేదన్నారు. పైగా వైసీపీకి కనీసం ప్రతిపక్షం కూడా లేదన్న సంగతి తెలుసుకోవడం లేదన్నారు. మీరు అధికారంలో ఉండగా ఏ ఒక్కరికీ మంచి చేయలేదు కాబట్టే ప్రజలు మాకు అధికారం ఇచ్చారన్నారు. మరీ ముఖ్యంగా మీ అంకుల్ తో పాటు మీరు చేసిన అవినీతికి చెంపపెట్టులా అర్బన్ నియోజకవర్గంలో ప్రజలు తీర్పునిచ్చారన్నారు. గతంలో ఎవరికీ రానంత మెజార్టీతో దగ్గుపాటి ప్రసాద్ ను గెలిపించారన్నారు. ప్రజలు ఆయనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏడాది కాలంలోనే మార్పు ఎలా ఉంటుందో చూపించారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 118కోట్ల రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. పార్టీలు చూడకుండా, రాజకీయాలు చేయకుండా నగరంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. మా పార్టీ కక్ష సాధింపులకు పాల్పడితే వైసీపీ నాయకులు ఇంత స్వేచ్ఛగా బయట ఎలా తిరుగుతున్నారు అన్నారు. ఇప్పటికే మీరు నగరపాలక సంస్థలో అవినీతి గురించి విచారణ జరుగుతోందని.. మీతో పాటు అనంత వెంకట్రామిరెడ్డి కూడా దీని నుంచి తప్పించుకోలేరన్నారు. మీలాగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎదిపడితే అది మాట్లాడరని.. ఆయన వాస్తవాలు ఉంటేనే మాట్లాడుతారన్నారు. ఇప్పటికైనా మేయర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టీడీపీ నాయకులు సూచించారు.

# 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించారు

ఏడాది పాలనలో ఎమ్మెల్యే దగ్గుపాటి

పనితీరుపై ప్రజల ప్రశంసలు

చంద్రబాబు నగర్ లో సుపరిపాలనలో

తొలి అడుగు కార్యక్రమం

మాట ఇస్తే దానిమీద నిలబడే నాయకుడు ఎమ్మెల్యే

దగ్గుపాటి.. చంద్రబాబు కాలనీవాసులు

తాడేపల్లి కొంపలో కూర్చొని జగన్ పాలన సాగించాడు

చంద్రబాబు ప్రజల మధ్య ఉండి, ప్రజల కోసం

పనిచేస్తున్నారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం అర్బన్, కదిలించే వార్త/ జులై 03: 30 ఏళ్ల సమస్యకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారని అనంతపురం అర్బన్ నియోజకవర్గం రుద్రంపేట పంచాయతీ పరిధిలోని చంద్రబాబు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.



సుపరిపాలన తొలి అడుగు- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఆయన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. తమకు ప్రభుత్వం నుంచి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని కొందరు చెప్పగా మరికొందరు స్థానికంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే కొన్ని కారణాలతో పథకాలు అందని వారి వివరాలను కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి సేకరించారు. మరోవైపు గతంలో మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించిన సమయంలో తమకు ట్రాన్స్ ఫార్మర్ సమస్య ఉందని ఓ మహిళ చెప్పగా దానిని పరిష్కరించడంతోపాటు కాలనీలో విద్యుత్ లైన్లన్నీ మార్చవేశారు. దీనిని గుర్తు చేస్తూ మాట ఇస్తే దానిమీద నిలబడే నాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి అని కాలనీవాసులు అన్నారు. ఒక మహిళ ఒకింత ఉద్వేగంగా మాట్లాడుతూ గతంలో తన ఇంటి పక్కన ట్రాన్స్ ఫార్మర్ ఉందని ప్రాణాపాయ స్థితిలో ఉన్నామని చెబితే మీరు ఐదు మంది చచ్చిపోతారంటే ట్రాన్స్ ఫార్మర్ మార్చాలా అంటూ ఎగతాళి చేశారని గుర్తు చేసుకున్నారు. అదే ఎమ్మెల్యే దగ్గుపాటికి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సమస్యను పరిష్కరించాలన్నారు. తాము ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఏడాది కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని అన్నారు. అన్నదాత సుఖీభవ, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలను రెండు నెలల లోపు అమలు చేస్తామని స్పష్టం చేశారు. గతంలో జగన్ రెడ్డి తాడేపల్లి కొంప నుంచి పాలన సాగిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. అమరావతి నిర్మాణం పూర్తి చేయకుండా మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించారని కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే 40 వేల కోట్లకు పైగా అమరావతిలో ఖర్చుచేసి వేగంగా నిర్మాణం చేపడుతున్నారన్నారు. 2029 కంతా అమరావతి నిర్మాణం పూర్తవుతుందన్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు విషయంలో గత ఐదేళ్లలో ఒక అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు 2027 కల్లా పూర్తి చేసే విధంగా పనులు చేస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చారని 8.50 లక్షల మందికి ఉద్యోగాలు కూడా కల్పించారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించి 2,500 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు వస్తున్నాయని తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ ఇచ్చారన్నారు. గతంలో తాము చేసిన అభివృద్ధిని సరిగా చెప్పుకోలేకపోయామని... ఈసారి ఆ తప్పు జరగనివ్వమని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జయరాం నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొద్దీన్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, మాజీ కార్పొరేటర్ రాజారావు, సరళ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర సెక్రెటరీ మోహన్ కుమార్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, బాలప్ప, ఎస్ఎం భాష, వేలూరు మారుతి నాయుడు, ఈడిగ నాగభూషణం, వెంకటరాముడు, కొత్తకోట కాసిం, కదిరప్ప, వడ్డే భవాని, తదితరులు పాల్గొన్నారు.





# వైద్య సేవలు మెరుగు పరచాలి.

రోగుల సేవలకు తగ్గట్టు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి....


విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు ...

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి. ఐఎఎస్.

వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష



అనంతపురంకదిలించే వార్త/ జులై 03: వైద్య ఆరోగ్యశాఖలో సేవల్ని మరింత గా మెరుగుపరచడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని , వైద్యులు, ప్రభుత్వం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. ఐ ఎ ఎస్ తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల సేవలకు తగ్గట్టు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ .వినోద్ కుమార్, వి .ఐ ఎ ఎస్ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో ని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు వివిధ అనుబంధ విభాగాలఅధికారులతోసమీక్షసమావేశంనిర్వహించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల పట్ల జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టిన పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇకపై ప్రతి నెల మొదటి గురువారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించడంజరుగుతుందని



తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికితెలియజేస్తేవాటిపరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రధాన కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రులలో వైద్యులుమరియు పారామెడికల్ సిబ్బందిఅందుబాటులో విధంగా చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రస్తుత సమయంలో సీజనల్ వ్యాధులు అయిన కీటక జనిత వ్యాధులపై ప్రజలను గ్రామస్థాయి నుండి అప్రమత్తం చేసే విధంగా అవగాహన కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వానికి చెడ్డపేరుతెచ్చేలా ఉండకూడదని సూచించారు. రానున్న రోజుల్లో తానే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆసుపత్రుల పనితీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. రోగులకు వైద్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న ఆసుపత్రుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో కూడా అవసరమైన మేరకు సదుపాయాలు వసతులు తదితర అంశాలపై దృష్టిని సారించాలన్నారు. వైద్య వృత్తిని ఒక గొప్ప వృత్తిగా భావించిమానవతాదృక్పథంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను అర్హులందరూ లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్యులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ వైద్య చికిత్సలు అందించాలని నిర్లక్ష్యం అజాగ్రత్త లేదా నిర్లక్ష్య వైఖరి కారణంగా రోగులకు ఎలాంటి హాని కలిగించవద్దని కలెక్టర్ సూచించారు. ఇటీవల తాను క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేసినప్పుడు అక్కడ ఉన్న వైద్యసేవలు, పరిసరాల వాతావరణం సరిగా లేదని పేర్కొంటూ ఒక దశలో కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. సి.హెచ్. సి మరియు ఏరియా ఆసుపత్రులలో కూడా వైద్య సేవలను అన్ని విధాల పటిష్టం చేయవలసిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు పర్యటిస్తూ క్రింది స్థాయి ఉద్యోగ, సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవల కొరకు ఇతర అభివృద్ధికి సంబంధించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని అమలు చేయాలన్నారు. అనంతరం వివిధ ప్రాంతాలలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, బడ్జెట్ మంజూరు, పెండింగ్ పనులకు కారణాలు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. రాయదుర్గం ,తాడిపత్రి ఏరియా హాస్పిటల్ ను అక్టోబర్ మాసంలోగా అలాగే కొన కొండ్ల ఆగస్టు మాసం ఆఖరిలోగా పూర్తి చేయాలని ఏపీ ఎం ఎస్ ఐ డి సి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రానున్న సమావేశానికి ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ .బి .దేవి, డిసిహెచ్ఎస్ ఇన్చార్జ్ డా.డేవిడ్ , ఏపీ ఎంఎస్ఐడిసి ఈ ఈ శ్రీనివాస నాయుడు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.షారోన్ సోనియా, వైస్ ప్రిన్సిపల్ డా.శంకర్ నాయక్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా. ఆత్మారాం ప్రోగ్రాం ఆఫీసర్లు, డా.నారాయణ స్వామి, డా. శ్రీనివాసరెడ్డి, డా. విష్ణుమూర్తి, మలేరియా శాఖ అధికారి డా. ఓబులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై సంఘటిత పోరాటం

ఏడాదిగా దళిత సామాజికవర్గంపై దాడులు

గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయండి

స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం సత్తా చాటాలి

దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా

ఎస్సీ సెల్ ముందుండాలి

ఈనెల 15 నుంచి ప్రతి ఇంటికి వెళ్లి

చంద్రబాబు మోసాలను వివరించండి

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు





అనంతపురం,**కదిలించే వార్త/ జులై 03:** కూటమి ప్రభుత్వంపై సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు అధ్యక్షతన ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత సామాజిక వర్గంపై దాడులు అధికమయ్యాయని అన్నారు. పార్టీలో ఎవరికైనా విభేదాలు ఉంటే పక్కన పెట్టి క్షేత్రస్థాయి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళితులకు పెద్దపీట వేశారన్నారు. దళిత మహిళను హోంమంత్రిని చేశారని గుర్తు చేశారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీల సంక్షేమం కోసం ఏకంగా రూ.70 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. దేశ చరిత్రలో "నా ఎస్సీ, నా ఎస్టీ" అంటూ దళితులను అక్కున చేర్చుకున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. వైఎస్ జగన్ పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామన్నారు. డిబీటీ, నాన్ డీబీటీ కింద ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. దళితులను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేశామన్నారు. రాజకీయ, సామాజిక న్యాయం చేశామని తెలిపారు. పేదల పిల్లలు కూడా ఉన్నత చదువులు అభ్యసించేలా చేశామన్నారు. పోటీ ప్రపంచంలో రాణించేలా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం ప్రారంభిస్తే అప్పటి ప్రతిపక్ష నేతలు వ్యతికించిన విషయాన్ని గుర్తు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పరితపించిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా విజయవాడలో 205 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు అధికమయ్యాయని, అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్సీ విభాగం ముందుండాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దళితులు, గిరిజనులు పట్టుకొమ్మలని అన్నారు. దళితుల సమస్యలపైనే కాకుండా గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలను కూడా వెలుగులోకి తీసుకురావాలని తెలిపారు. రానున్న రోజుల్లో మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ సెల్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మరో ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, ఆ ఎన్నికల్లో వైసీపీ సత్తా ఏమిటో చూపించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయకుండా చేయడం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలపై దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. దళితుల్లో నాయకత్వం లేకుండా చూడాలన్న కుట్ర జరుగుతోందని, అందులో భాగంగానే మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. ఇలాంటి తరుణంలో ప్రతి ఒక్కరూ వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి గ్రామగ్రామానికి వెళ్లి ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలను వివరించాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న 6400 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్,వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలి

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలి

యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు పేపర్ ప్రకటనలకే పరిమితమా లేక విడుదల ఎప్పుడు???

ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత విధానంలోనే కొనసాగించాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళ్యాణ్ దుర్గం పట్టణంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా




కళ్యాణ్ దుర్గం పట్టణం, **కదిలించే వార్త/ జులై 03:** కళ్యాణ్ దుర్గం పట్టణం: రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని, యువగలం పాదయాత్రలో నారా లోకేష్ గారు ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాత సమయాన్ని కొనసాగించాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం పట్టణంలో ఆర్డిఓ కార్యాలయం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులతో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక కోర్సు పూర్తి చేసుకున్న ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కోర్స్ పూర్తిచేసుకున్న పై చదువులకు వెళ్లలేక ఉద్యోగాలకు వెళ్లలేక విద్యార్థులు చిన్నాచితకా పనులు చేసుకుంటున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని వినూత్నంగా నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు మా ప్రభుత్వం ఫీజు నెంబర్స్మెంటు వసతి దీవెన బకాయిలు చెల్లిస్తామని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యులు ఆ ప్రకటనలు చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో డబ్బులు ప్రకటిం చినప్పటికీ నేటికీ విద్యా ర్థుల ఖాతాలలో జమ కాక కళాశాలకు వెళ్తే సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కోర్స్ పూర్తిచేసుకుని ఉద్యోగం వచ్చినప్పటికీ సర్టిఫికెట్లు లేక చేతికి వచ్చిన ఉద్యోగం వెళ్లిపోయిందని బాధతో ఈ రాష్ట్రంలో నిరుద్యోగులు ఆత్మహత్యలు వైపు వెళ్తా ఉన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల కష్టాలు తీర్చి 6400 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీను మరిచిపోయి విద్యార్థుల ఇబ్బందులు గుర్తించుకోకుండా అధికారంలోకి వచ్చిన ఏడాది పాలన బాగా జరిగిందంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు ఆలోచించడం లేదని మండిపడ్డారు. అదేవిధంగా ఎన్నికలలో ప్రధాన హామీగా ఉన్న పీజీ విద్యార్థులకు ఇచ్చిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77వ పేద మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక దూరమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఈ సమస్యపైన జులై 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు తదనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమీకరించి చలో సీఎం కార్యాలయం పిలుపునిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకట్ నాయక్ మంజునాథ్ నియోజకవర్గ నాయకులు మౌళి మౌనిక ఐశ్వర్య నవీన్ పవన్ మురళి పండు అఖిల్ మోహన్ అజయ్ జగ్గు మను తదితరులు పాల్గొన్నారు



## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## గడప గడపకు సుపరిపాలనపై కరపత్రాలు పంపిణీ.....

సుపరిపాలనపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు..







మడకశిర,**కదిలించే వార్త/ జులై 03:** ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో ప్రజలకు అందించిన సుపరిపాలనపై మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు నియోజకవర్గంలో గడప గడపకు తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సుపరిపాలనకు సంబంధించిన కరపత్రాలకు ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందించి, వాటిని వివరిస్తున్నారు. సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని రోళ్ల మండలంలో గురువారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి గారితో కలిసి ఎం.ఎస్.రాజు గారు కార్యక్రమాన్ని హట్టేబెట్ట, కల్లురోప్పం, గుడ్డుగురికి, వన్నప్పపాళ్యం, జి.ఎన్.పాళ్యం గ్రామాల్లో నిర్వహించారు. చంద్రబాబుగారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉత్తమ పరిపాలన, సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రజల నుండి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై స్పందన అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే పర్యటించిన గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పాఠశాలలు, అంగన్వాడీలు వంటి వాటిలో అందుతున్న సదుపాయాలు, చేయాల్సిన మార్పులు చేర్పులపై కూడా ఎమ్మెల్యే తగు చర్యలు తీసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు. స్థానిక పార్టీ నాయకులను ప్రజా సమస్యలపై ఉదారంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు సైతం ప్రజలు తమ వద్దకు ఏ సమస్యపై వచ్చినా వాటిని పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## "సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి కూటమి ప్రభుత్వం" అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం, కదిలించే వార్త, జులై 3 :ఓడి చెరువు మండలం తుమ్మలకుంట్ల పల్లి పంచాయతీలోని తుమ్మలకుంట్ల పల్లి , తాటిమేకల పల్లి, పెద్దసానివారిపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి "సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి కూటమి ప్రభుత్వం" అనే కార్యక్రమంలో భాగంగా భాగంగా ఇంటింటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు .వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు రూ.4000లు, రూ.6000లు, రూ.15,000లకు పెంచి పేదలకు ఆర్థిక భరోసాను కూటమి ప్రభుత్వం కల్పించిందని, అంతేగాక పింఛన్ దారుడు మరణిస్తే స్పౌజ్ కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేసి కన్నీళ్లు తుడిచి పేదలకు ధైర్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించారని కొనియాడారు. అంతేకాకుండా ఉచితంగాఏడాదికి 3 సిలిండర్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, తల్లికి వందనం, పల్లె పండుగ కార్యక్రమం కింద దాదాపు రూ.4,500 కోట్ల సీసీ రోడ్లు నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?

అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పొటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

## కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!

కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

